MAHILA SADHIKARATHA

# మహిళా సాధికారత

స్వయంసహాయ ఉద్యమ సమాచార తెలుగు మాస పత్రిక

mas

సంపుటి :19 సంచిక: 5 రంగారెడ్డి జనవరి 2021 పేజీలు : 36 వెల : రూ. 10/-

## నాబార్డ్‌చే గ్రామీణ రైతు బజార్లు !



నాబార్డ్ ఛైర్మన్ డాక్టర్ చింతల గోవిందరాజులు కామారెడ్డి జిల్లా పాల్వంచలో గ్రామీణ రైతు బజార్‌ను ప్రారంభించిన దృశ్యం

## 2021

నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు !



సౌర మండలం ఆకారంలో పెరటితోట పెంపకం !




ఏపిమాస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శిక్షకుల శిక్షణ పొందిన 11 రాష్ట్రాల ఎఫ్ పి ఓ ల పాలకవర్గ సభ్యులతో శ్రీ సి ఎస్ రెడ్డి !

## ఏపిమాస్ శిల్పులు, శిల్పాలు !



శ్రీ ఓంకార్ ప్రసాద్ సింగ్
సి బి మేనేజర్-బీహార్



శ్రీమతి జి. సరోజమ్మ
సమాఖ్య అధ్యక్షురాలు

నాబార్డ్ సౌజన్యంతో

NABARD

MAHILA SADHIKARATHA

# మహిళా సాధికారత

స్వయంసహాయ ఉద్యమ సమాచార తెలుగు మాస పత్రిక

mas

# 2021

## జనవరి

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| 31 | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |

## ఫిబ్రవరి

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | | | | | | |

## మార్చి

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | 31 | | | |

## ఏప్రిల్

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | |

## మే

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| 30 | 31 | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |

## జూన్

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | | | |

# మహిళా సాధికారత

సంపుటి 19 సంచిక 5




సంపాదకీయం

## 20 ... 21 !

ఇది ఒక వీడ్కోలు, మరొక స్వాగత సందర్భం! ఒక సంవత్సరం వెళ్ళిపోతున్నది, మరొక సంవత్సరం వస్తున్నది. కొన్ని సార్లు స్వాగతం యిచ్చే ఆనందంకంటె వీడ్కోలు కలిగించే ఆవేదన అధికంగా వుంటుంది. కాని ఈ సందర్భం అందుకు పూర్తి భిన్నమైనది. చమత్కారంగా ఒక మాట అంటూ వుంటారు ... ' కొందరు బంధువులు లేదా స్నేహితులు వచ్చి సంతోషం కలిగిస్తే , మరికొందరు వెళ్ళిసంతోషం కలిగిస్తారు ' అని. వెళ్ళి సంతోషం కలిగించడం అనే మాట గడచిపోతున్న '2020' సంవత్సరానికి అతికినట్టు సరిపోతుంది. మానవజాతి చరిత్రలో ఇంత విస్తృతంగా, ఈ స్థాయిలో భయోత్పాతం కలిగించిన సంవత్సరం మరొకటి కనిపించదు. మొత్తం ప్రపంచాన్ని గడగడలాడించి, కరోనా నామ సంవత్సరంగా తీరని అప్రతిష్ఠను తలకెత్తుకున్న 2020 సంవత్సరం ముగిసిపోయింది. ఐతే, కొత్తగా విచ్చేసిన 2021 సంవత్సరం ఆ చీకటి అధ్యాయానికి ఎంతవరకు తెరదించగలుగుతుందనే అనుమానాలు వెంటాడుతున్నా, కొత్త వైరస్‌ల విజృంభణ గురించిన కథనాలు కొంత ఆందోళన కలిగిస్తున్నా, కరోనా ఉధృతి చాలావరకు సడలిందనే వాస్తవం యిస్తున్న ఊరట కొత్త సంవత్సరంవైపు ఆశగా చూడడానికి ఆస్కారం యిస్తున్నది. చెదరని ఆత్మ విశ్వాసం, చెరగని ఆశాభావమే ప్రగతికి మూలం కదా! అందుకే 2021ని సాదరంగా స్వాగతిద్దాం.

నిజానికి 2020 సంవత్సరం ప్రపంచాన్ని దిగ్బంధంచేసి, ఎప్పుడు, ఎక్కడ కరోనా సోకుతుందో, ఏ క్షణంలో ఏం జరుగుతుందో, చావు ఎప్పుడు ముంచుకొస్తుందో అని సర్వేసర్వత్రా తీవ్రభయాందోళనలను రేకెత్తించినా, ఒక విషయంలో ఏపిమాస్ చరిత్రలో ఒక వినూత్న విశిష్ట అధ్యాయానికి అది అవకాశం కల్పించిందని చెప్పక తప్పదు. సవాళ్ళను సదవకాశాలుగా మలచుకునే ఏపిమాస్ సంస్థకు వున్న మరొక సామర్థ్యాన్ని అది వెలికి తీసింది. అప్పటివరకు శిక్షణలు, అవగాహన పర్యటనలు, మార్గదర్శనాలు, సలహాలు, సూచనలు, పరిశోధనలు, అధ్యయనాలు, ప్రచురణలు మొదలైన సేవారూపాలకు పరిమితమైన ఏపిమాస్ కరోనా సృష్టించిన కల్లోలంతో మొదటిసారిగా విపత్తు ఉపశమన చర్యలకు నడుంబిగించింది. బాధితులకు, నిస్సహాయులకు అండగా నిలిచింది. మహమ్మారి రేకెత్తించిన మరణభయాన్ని కూడా లెక్కజేయక ఏపిమాస్ స్వచ్ఛంద సేవకుల సైన్యం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలోని కొన్ని పట్టణాలు, పల్లెలలో  నేరుగా బాధితుల చెంతకు వెళ్ళి ఆహారపదార్థాలు, అవసరమైన మందులు అందజేసింది. టమాటా పంటను కొనేవారులేక విలవిలలాడుతున్న రైతులకు అండగా నిలిచి, కొనుగోలు సంస్థలతో, కంపెనీలతో వారిని అనుసంధానించి, రైతు కష్టనష్టాలపాలు కాకుండా నిర్విరామ కృషిచేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టమాట రైతుకు బాసటగా కనీస గిట్టుబాటు ధరను నిర్ణయించడంలో ఏపిమాస్ కీలకపాత్ర పోషించింది. రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో (ఎఫ్ పి ఓ లతో) ఎప్పటినుంచో దృఢమైన అనుబంధాన్ని  కలిగివున్న ఏపిమాస్‌కు ఈ సంవత్సరం మరెన్నో ఎఫ్ పి ఓ లతో అనుబంధానికి గట్టి పునాదివేసింది. పెక్కు భాగస్వామ్య సంస్థలతో సుదీర్ఘకాలంగా నెలకొన్న అనుబంధాన్ని కొనసాగిస్తూనే, కొత్తగా యునిసెఫ్, యు ఎన్ డి పి, నాఫెడ్, వాటర్ ఆర్గ్, బెనివిటీ, నాబార్డ్ తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ శాఖల తోడ్పాటుతో అనేక ప్రాజెక్టులను చేపట్టే అవకాశం ఏపిమాస్‌కు లభించింది. మరెన్నో అవకాశాలు, ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు రూపుదిద్దుకుంటున్నాయి. ఇంతే కాకుండా 2021లో  ఘనంగా జరుపుకోనున్న ఏపిమాస్ వ్యవస్థాపక 20 వ వార్షికోత్సవ సన్నాహకంగా ఏడాది ఉత్సవాలకు 2020 నాంది పలికింది.

ఈ నూతన సంవత్సర ఆరంభం సందర్భంగా ఏపిమాస్ తో ప్రగాఢమైన అనుబంధాన్ని కలిగి, ఈ సంస్థ ఉనికికి, సేవా కార్యక్రమాలకు, గౌరవ ప్రతిష్ఠలకు మూలమైన భాగస్వామ్య సంస్థలకు, దాతృత్వ సంస్థలకు, మహిళా స్వయంసహాయ సంఘాలకు, వాటి సమాఖ్యలకు, రైతు సంఘాలకు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు, వాటి అనుబంధ సంస్థలకు, గ్రామాభివృద్ధి సంఘాలకు, ఏపిమాస్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో భాగమైన విద్యాసంస్థల నిర్వాహకులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విశిష్టమైన రీతిలో మార్గదర్శనంచేస్తున్న  ఏపిమాస్ పాలకవర్గానికి, అంకితభావంతో పనిచేస్తున్న సిబ్బందికి, శ్రేయోభిలాషులకు, సలహాలు, సంప్రతింపులు, సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికి మన:పూర్వక శుభాకాంక్షలు ! ఈ నూతన సంవత్సరంలో ఈ అనుబంధం మరింత బలోపేతమై సమాజానికి మరింతగా సేవచేసే అవకాశం ఏపిమాస్‌కు రావాలని ఆకాంక్షిస్తున్నాను.

టి. చంద్రశేఖరరెడ్డి


Edited, Printed, Published and owned by **T.Chandra Sekhar Reddy;** Printed at Kala Jyothi Process Pvt.Limited, S No:185, Kondapur, Hyderabad-500133, Ranga Reddi District, Telangana;Published at Mahila Abhivruddhi Society, Andhra Pradesh (APMAS), Plot No.11&12,HUDAColony, Tanesha Nagar, Near DreamVally,Manikonda,Rangareddi District,Hyderabad-500089. **Editor:**T.**Chandra Sekhar Reddy**


ప్రతి విషయం కొంతైనా తెలుసుకోవాలి, కొన్నిటిని పూర్తిగా తెలుసుకోవాలి

# మహిళా సాధికారత

ఎడిటర్ : **టి.చంద్రశేఖర రెడ్డి**  అసోసియేట్ ఎడిటర్ : **జె.వి. క్రిష్ణమూర్తి**

ఎడిటోరియల్ కమిటి : ఏ. కళామణి, ఎస్. రామలక్ష్మి, ఎన్.వినాయకరెడ్డి, బి.వెంకటేశ్వర్లు

కంపోజింగ్, డిజైనింగ్ : ఎన్. రమాదేవి  కన్సల్టెంట్ : కె.రఘురామరాజు

## లోపలి పేజీలలో ....

➪ తెలంగాణ ఉద్యానశాఖ ఎఫ్‌పిఓలకు శిక్షణ ...05
➪ సోలార్ డీ హైడ్రేషన్ పద్ధతిలో టమాటా .. ...06
➪ రైతు ఆదాయం రెట్టింపు చేసే కృషి ! ...08
➪ నాబార్డ్ ఆధ్వర్యంలో సంఘాలకు అవగాహన ...10
➪ చిరుధాన్యాలు, పోషకాహారంపై ఏపిమాస్ శిక్షణ ...12
➪ వాష్ క్యాక్రమాల వ్యూహాత్మక అమలు ...15
➪ బీహార్‌లో 29 ఏళ్ళుగా సుశిక్షణ 'ఓంకారం'! ...18
➪ నిత్య సహాయ కార్యక్రమాల సరోజమ్మ! ...19
➪ ధరణి ఎఫ్.పి.ఓచే వరి, మక్కల కొనుగోలు ...22
➪ మహిళల ఆధ్వర్యంలో మొక్కజొన్న సేకరణ ...23
➪ 'క్లైమాట్ స్మార్ట్ విలేజ్' ప్రాజెక్ట్‌లో కార్యక్రమాలు...25
➪ కర్నూలు జిల్లాలో క్లస్టర్‌స్థాయి రైతు సమాఖ్య ...28
➪ జనగామలో క్లస్టర్‌స్థాయి సమాఖ్యకు కృషి ...30
➪ పాడి పశువుల పోషణకు పశుగ్రాస కేత్రాలు ...32
➪ 'అజిస్ట'తో చిత్తూరు రైతు సమాఖ్యల వ్యాపారం ...34

**గమనిక :** 'మహిళా సాధికారత' అనంతమైన భిన్నత్వం నుంచి ఆశావహమైన ఏకత్వానికి వేదిక. ఈ పత్రికలో ప్రచురించే రచనలలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు పత్రికా నిర్వాహకుల అభిప్రాయాలు కాకపోవచ్చు.

### 'మహిళాభివృద్ధి సొసైటీ' (మాస్)

'మహిళా సాధికారత' పత్రిక మాతృసంస్థ మహిళాభివృద్ధి సొసైటీ. దీనిని ఏపిమాస్ అని, మాస్ అని కూడా సంక్షిప్తంగా పిలుస్తారు. 2001జూన్ 14 వ తేదీన పబ్లిక్ సొసైటీగా మహిళాభివృద్ధి సొసైటీ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా ఏర్పాటైంది. తెలుగు రాష్ట్రాలలో, మన దేశం లోని ఇతర అనేక రాష్ట్రాలలో స్వయంసహాయ సంస్థల సుస్థిరాభివృద్ధికి విశేష సేవలను అందించిన ఈ సంస్థ ప్రస్తుతం రైతుల అభ్యున్నతికి, పర్యావరణ పరిరక్షణకు, ఆదర్శ గ్రామాల నిర్మాణానికి, స్వయంసహాయ సంస్థల స్వయం నియంత్రణకు గణనీయమైన కృషి చేస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీ కె. మాధవరావు ఛైర్మన్‌గా వివిధ రంగాలలో విశేషానుభవం గడించిన ప్రముఖులు ఈ సంస్థ పాలకవర్గంలో వున్నారు. సంస్థ వ్యవస్థాపక సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి ఎండి గా, సిఇఓ గా వున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, బీహార్‌లలో కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఈ సంస్థకు ప్రధాన కార్యాలయంతోపాటు, ఒక ప్రాంతీయ కార్యాలయం, 21 క్షేత్ర కార్యాలయాలు వున్నాయి. దాదాపు 250 మందికి పైగా సిబ్బంది వున్నారు. ప్రజలకు అవగాహన కలిగించడం కోసం మహిళా సాధికారత పత్రికతోపాటు వివిధ వైజ్ఞానిక పుస్తకాలను, ఈ సంస్థ ప్రచురిస్తుంటుంది.

| ప్రోత్సాహక చందా | | |
|---|---|---|
| ఏడాదికి | : | రూ. 110 |
| రెండేళ్లకు | : | రూ. 200 |
| మూడేళ్లకు | : | రూ. 280 |

| ప్రకటన ఛార్జీలు | |
|---|---|
| మల్టీకలర్ ఫస్ట్ పేజి (సగం)/బ్యాక్ పేజి(పూర్తి) | : రూ. 25,000 |
| మల్టీకలర్ ఇన్‌సైడ్ కవర్ పేజి (పూర్తి) | : రూ. 15,000 |
| బ్లాక్ అండ్ వైట్ లోపలి పేజి (పూర్తి) | : రూ. 10,000 |

**చందాలు లేదా ప్రకటనలకోసం పంపే డిడిలను 'ఏపిమాస్ -హైదరాబాద్' పేరుమీద పంపాలి**

మహిళా సాధికారత, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డ్రీమ్‌వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089. ఫోన్ : 08413-403118
Web: www.apmas.org, E Mail: info@apmas.org

మూర్ఖుడు తాను చాలా తెలివిగలవాణ్ణని అనుకుంటాడు, కాని వివేకి తాను మూర్ఖుణ్ణనే అనుకుంటాడు

# తెలంగాణ ఉద్యానశాఖ ఎఫ్ పి ఓ లకు ఏపిమాస్ శిక్షణ

**– జి. శ్రీనివాస్**





**తె**లంగాణ రాష్ట్రంలోని ఉద్యానవనశాఖ వారు ప్రభుత్వ ఆదేశానుసారం 10 జిల్లాలలో దాదాపు 80 రైతు ఉత్పత్తి దారుల సంస్థలను ఏర్పాటు చేశారు. ఈ జిల్లాలలో అక్కడి ఉద్యానవన శాఖ అధికారులు గ్రామాలలో పర్యటించి రైతుల స్థితి గతులను తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ జిల్లాలలో ప్రధాన పంటలైన పసుపు, పచ్చి మిర్చి, మామిడి పంటలపై దృష్టి సారించారు. ఆయా జిల్లాలలోని రైతులతో సమావేశమై వారికి రైతు సంఘాల, ఉత్పత్తిదారుల సంస్థల ప్రాముఖ్యాన్ని వివరించి ఆయా పంటలు పండిస్తున్న రైతులను సంఘటితపరచి వారితో రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటుచేసి, మరో అడుగు ముందుకువేసి ఆ సంస్థలను కంపెనీల చట్టం కింద రిజిస్ట్రేషన్ చేయించారు.

రైతు ఉత్పత్తి దారుల సంస్థలను ఏర్పాటు చేశాక వాటికి శిక్షణలు అవసరమని భావించి ఉద్యానవన శాఖ ప్రధాన కార్యాలయం అధికారులు హైదరాబాద్‌లోని ఏపిమాస్ ప్రధాన కార్యాలయానికి వచ్చి, సంస్థల బలోపేతం కోసం ఏపిమాస్ చేస్తున్న కార్యక్రమాలను తెలుసుకొని, తాము ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల బలోపేతం కోసం శిక్షణలు, కార్యశాలలు నిర్వహించమని కోరారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు శిక్షణల కోసం ఏపిమాస్‌తో ఒప్పందం కూడా కుదుర్చుకున్నారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థల పాలకవర్గ సభ్యుల కోసం ఏపిమాస్ తయారు చేసిన మాడ్యూల్‌లను, పోస్టర్‌లను చూసి అవి వారికి ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ శిక్షణ మాడ్యూల్స్, పోస్టర్‌లు తమ రైతు ఉత్పత్తిదారుల సంస్థల పాలక వర్గాలకు, అధికారుల కోసం తగినన్ని సెట్స్ సమకూర్చుకుని, వారు ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల పాలకవర్గ సభ్యులకు శిక్షణ ప్రణాళికను రూపొందించారు.

ఈ శిక్షణ ప్రణాళికలో భాగంగా ఏపిమాస్ ఆధ్వర్యంలో డిసెంబర్ నెలలో దాదాపు 50 మంది ఉద్యానవన శాఖ రాష్ట్ర, జిల్లా, మండల అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ ఇవ్వటం జరిగింది. దీనితోపాటు జిల్లాలవారీగా ఇప్పటివరకు నాగర్‌కర్నూల్, మహబూబాబాద్ జిల్లాలలోని పదిహేను రైతు ఉత్పత్తిదారుల సంస్థల పాలకవర్గాలకు చెందిన దాదాపు 120 మందికి సంస్థల ఆవశ్యకత, ఉత్తమ పద్ధతులు, సంస్థాగత స్వరూపం, సభ్యత్వం, పరిపాలన, నిర్వహణ, చట్టపరమైన నిబంధనలపై అవగాహన కల్పించటం జరిగింది. రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన ఒక కార్యశాలలో దాదాపు 50 మందికి అవగాహన కల్పించటం జరిగింది

ఉద్యానవనశాఖ వారి కోరిక మేరకు ఏపిమాస్ సిబ్బంది 2021 జనవరి నెలలో ఇంకా ఆరు జిల్లాలలో (వనపర్తి, జగిత్యాల, మంచిర్యాల, ఖమ్మం, కొత్తగూడెం, నిజామాబాద్) శిక్షణల నిర్వహణకు తేదీలను ఖరారు చేయడం జరిగింది. తెలంగాణ ఉద్యానవన శాఖ ప్రధాన కార్యాలయం అధికారులు శ్రీ బాబు , శ్రీమతి లత, శ్రీ సురేందర్, శ్రీమతి సునీత దగ్గరుండి ఈ శిక్షణలను స్వయంగా పర్యవేక్షిస్తుండడం విశేషం. ఏపిమాస్ నుంచి శ్రీ జి. శ్రీనివాస్, శ్రీ పి. గంగాధర్, టీం సభ్యులు ఈ కార్యక్రమ నిర్వహణకు దీక్షతో పని చేస్తున్నారు.

■

నిజాయితీగా, నిష్కపటంగా వుండడం నీకు హాని చేయవచ్చు ; అయినా నీవు నిజాయితీగా, నిష్కపటంగానే వుండు

# సోలార్ డీ హైడ్రేషన్ పద్ధతిలో టమాటా ప్రాసెసింగ్

– జగన్‌మోహన్ రెడ్డి

సోలార్ డీహైడ్రేషన్ పద్ధతిలో టమాటాలను ప్రాసెసింగ్ చేయడంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని 2020 డిసెంబర్ 7వ తేదీన, ఏపిమాస్ మదనపల్లి కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని శ్రీ అశ్విన్ (ఎస్ 4 ఎస్ టెక్నాలజీస్ సంస్థ వ్యవస్థాపకుడు) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8 మంది మహిళా లబ్ధిదారులు, ఏపిమాస్ సిబ్బంది పాల్గొన్నారు.

డీ హైడ్రేషన్ అంటే టమాటలోని నీరునంతా తీసి వేయడం. ఇది చేయడానికి సరైన పద్ధతిని అవలంబించాలి. మొదటిగా టమాట బయట ఉన్న తేమను తీసివేయాలి. తరువాత లోపలున్న నీటిని వేడి ద్వారా తీసివేయాలి. ఈ రెండు పద్ధతుల ద్వారా టమాటలోని తేమను తీసివేసి నాణ్యమైన ఎండు టమాటను తయారు చేయవచ్చు.

**టమాటను ఎండ పెట్టడానికి అవసరమైన పరికరాలు**

1. ఫిక్సెడ్ బెడ్ ఫ్యాన్ డ్రయర్
2. సోలార్ డీ హైడ్రేషన్ యూనిట్
3. టమాటా స్లైసర్

టమాట ధరలు నవంబరు నుంచి మార్చి వరకు తక్కువగానే వుంటాయి. ఒక్కొకసారి రైతుకు గిట్టుబాటు ధర కూడా లభించని పరిస్థితి నెలకొంటుంది. ఇలాంటి సమయాలలో టమాట ప్రాసెసింగ్ చేయడం ద్వారా పంట నష్టాన్ని తగ్గించడానికి హరిత నవీకరణ కేంద్రం (గ్రీన్ ఇన్నొవేషన్ సెంటర్ – జి.ఐ.సి.) ప్రాజెక్ట్ ద్వారా టమాటను ఎండబెట్టడానికి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టారు.

మహారాష్ట్రలోని ఔరంగాబాద్ కేంద్రంగా పని చేస్తున్న ఎస్ 4 ఎస్ టెక్నాలజీస్ సంస్థ వారు టమాటను ఎండబెట్టే పరిజ్ఞానాన్ని అందిస్తున్నారు. ఈ పద్ధతి ద్వారా టమాట ధరలు బాగా తక్కువగా 4–5 రూపాయలకు పడిపోయి నప్పుడు టమాటను ఎండ పెట్టడం ద్వారా 6 నెలలు నుండి ఒక సంవత్సరం వరకు నిల్వ బెట్టవచ్చు. ఇటువంటి ఎండ బెట్టిన టమాటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది.

20 కె.జీల టమోటాను ఎండ బెడితే 1 కె.జీ టమోటా వస్తుంది.

| కూరగాయలు | తాజా కూరగాయల బరువు కిలోలు | ఎండిన కూరగాయల బరువు కిలోలు |
|---|---|---|
| టమాటా | 20 | 1 |
| ఎర్ర గడ్డలు / ఉల్లిపాయలు | 10 | 1 |
| అల్లం / పసుపు కొమ్ములు / తెల్ల గడ్డలు | 10 | 1 |

**స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ ఓ పి)**

1. తాజా ఎర్ర రంగు టమాటలను సేకరించాలి. కుళ్ళి పోయినవి, పురుగులు, తెగుళ్ళుసోకిన పండ్లను ఏరివేయాలి.
2. టమాటలను నీటితో బాగా కడగాలి. టమాటకున్న తొడిమ భాగాలను తీసివేయాలి
3. టమాటలను చిన్న చిన్న ముక్కలుగా డైసర్ సహాయంతో కోయాలి. టమాట ముక్కలు 5×10×10 మీ.మీ లేదా 10×10×10 మీ.మీ పరిమాణం ఉండేటట్లు చూసుకోవాలి. ఒక బ్యాచ్లో వేయాల్సిన టమాట : 40 కే.జీలు
4. టమాటలో ఉన్న జ్యూస్‌ను జల్లిడ గిన్నెలో వేసి తీసివేయాలి
5. మొదటి స్టేజ్ నందు 40 కేజీల టమాటను ఫిక్సెడ్



బెడ్ ఫ్యాన్ డ్రైయర్‌లో వేయాలి. ప్రతి గంటకొకసారి కలియబెట్టాలి. ఈ డ్రైయర్లో 6-14 గంటలు వాతావరణాన్ని బట్టి ఆరబెట్టాలి

6. **రెండవ స్టేజ్ :** 6-14 గంటలు ఆరబెట్టిన తరువాత 3-4 కేజీల టమాటలను సోలార్ కండక్షన్ డ్రైయర్ నందు వేయాలి. రెండవ స్టేజ్‌లో 2-3 గంటలు సోలార్ కండక్షన్ డ్రైయర్ నందు ఎండబెట్టాలి. టమాటలు నల్లగా మాడకుండా జాగ్రత్త తీసుకోవాలి. టమాట క్రిస్పీగా వాచేటట్లు చూసుకోవాలి.

7. 2-3 గంటలు ఎండిన తరువాత ఎల్ డి పి ఇ పాలిథీన్ సంచులందు గాలి సోకకుండా ప్యాక్ చేయాలి.

ఏపిమాస్ నిర్వహిస్తున్న జి.ఐ.సి ప్రాజెక్ట్ నందు ఎనిమిది యూనిట్లను (1 ఫిక్సెడ్ బెడ్ ఫ్యాన్ డ్రైయర్ 2 సోలార్ కండక్షన్ డ్రైయర్, 1 కూరగాయలను కోసే యంత్రం) ఎనిమిది మహిళా లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది.

అందరు కూడా ఒక బ్యాచ్ టమాటలను ఎండబెట్టి 2 కేజీల ఎండిన టమాటను తయారు చేయడం జరిగింది.



**నేర్చుకొన్న విషయాలు**

1. బి మరియు సి గ్రేడ్ల టమాటలను మార్కెట్లో తక్కువ ధర ఉన్న పండ్లు కొని ఎండపెడితే మంచి లాభం.

2. ఇంట్లో ఉండే పని చేసుకోవచ్చు. సరైన ప్రణాళికతో సంవత్సరమంత కూడా పని కల్పించవచ్చు.

3. టమాటతో పాటు ఎర్ర గడ్డలు, అల్లము, పసుపు కొమ్ములు, మామిడి పండ్లు, తెల్ల గడ్డలను కూడా ఎండ బెట్టి లాభం ఆర్జించవచ్చు.

4. ఈ కార్యక్రమం ద్వారా ఒక నెలకు ఒక మహిళ 6000/- రూపాయలు వరకు సంపాదించవచ్చు



**సవాళ్ళు**

1. టమాటలో నీరు శాతం (95%) ఎక్కువ ఉండడం వల్ల ఎండ బెట్టడానికి ఎక్కువ సమయం పడుతుంది. రోజుకు ఒక బ్యాచ్ సాధ్యం అవ్వడం కూడా కష్టం

2. చలి కాలంలో ఎక్కువ సమయం పడుతుంది

3. పవర్ సప్లయ్ నిరంతరంగా ఉండాలి. లేకపోతే ఫంగస్ రావడానికి అవకాశముంది

4. ఎండిన టమాటను మార్కెటింగ్ చేయడం

టమాట పంటలో కోత అనంతరం నష్టాలు 30% శాతం వరకు వుండవచ్చు. ■

మానవ సంబంధాలను డబ్బుతో కొలవలేం ; ఆత్మీయమైన అనుబంధం ఎంత డబ్బుకు దొరుకుతుంది?

# రైతు ఆదాయం రెట్టింపు చేసే కృషి !

- వినాయకరెడ్డి

**భా**రత ప్రభుత్వ పథకం 'మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్' లో భాగంగా, 10 రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసి, వాటి సామర్థ్యాలను పెంచి, వ్యవసాయ సంబంధిత వ్యాపార సంస్థలుగా రూపొందించుట కొరకు, ఆంధ్రప్రదేశ్ ఉద్యానశాఖ వారు ఏపిమాస్ సంస్థను క్లస్టరు ఆధారిత వ్యాపార సంస్థగా నియమిస్తూ 31-10-2020 తేదీన ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఏపిమాస్ సంస్థ చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాలలోని 10 మండలాలలో కొత్తగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ( ఎఫ్ పి ఓ లను) ఏర్పాటు చేస్తున్నది. ఈ ప్రాజెక్టును ఏపిమాస్ 'హార్టికల్చర్ ప్రాజెక్టు -2 అంటున్నారు.

రెండు సంవత్సరాల క్రితమే భారత ప్రభుత్వ పథకం 'రాష్ట్రీయ కృషి వికాస యోజన'లో భాగంగా, 12 రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసి, వాటి సామర్థ్యాలను పెంచి, వ్యవసాయ సంబందిత వ్యాపార సంస్థలుగా రూపొందించుట కొరకు, ఆంధ్రప్రదేశ్ ఉద్యానశాఖ వారు ఏపిమాస్ సంస్థను, ఈ కార్యక్రమాన్ని అమలుపరచే సంస్థగా నియమిస్తూ ఒప్పందము చేసుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఏపిమాస్ సంస్థ చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాలలోని 12 మండలాలలో ఒక్కొక్క జిల్లాలో 4 చొప్పున రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసి, కార్యక్రమా లను నిర్వహిస్తున్నది. ఈ ప్రాజక్టును 'హార్టికల్చర్ ప్రాజెక్టు -1' అంటున్నాము.

రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేసి, పటిష్ట పరచి, తద్వారా రైతులు పంటలకు పెట్టే ఖర్చులను తగ్గించు కుని, ఉత్పత్తిని పెంచుకొనుటకు ఉమ్మడిగా వ్యవసాయ ఉత్పాదకాలను, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వ్యవసాయ పనిముట్లు కొనుగోలు చేసుకుని, పండించిన పంటలను సమిష్టి మార్కెటింగ్ చేసుకునే అవకాశాలను పెంచుకుని, రైతుల వార్షిక ఆదాయము పెంచుకుని, వ్యవసాయ ఆధారిత వ్యాపార రంగం ద్వారా రాష్ట్ర జిడిపి పెరుగుదలకు తోడ్పాటును అందించడమే ఈ రెండు ప్రాజక్టుల ప్రధాన ఉద్దేశం .






**గత రెండు నెలలలో చేపట్టిన ముఖ్య కార్యక్రమాలు**

- చిత్తురులో 5 మండలాలను (సదుం, సోమల, తంబళ్ళ పల్లె, పెద్ద మండ్యం, పెద్ద తిప్పసముద్రం), అనంతపురంలో 3 మండలాలను (తాడిపత్రి, యాడికి మరియు పెద్దపప్పూరు), కర్నూలులో 2 మండలాలను (సిరివెళ్ల, రుద్రవరం) ఎఫ్ పి ఓలు ప్రారంభించుట కోసం ఎంపిక చేశారు.




- ప్రతి మండలానికి ఒక సిఇఓను నియమించి, సిఇఓ లకు హైదరాబదులో 2 రోజులు, క్షేత్ర స్థాయిలో 5 రోజులు ఏపిమాస్ కార్యక్రమాల గురించి, హార్టికల్చర్ ప్రాజెక్టు –2 గురించి, సిఇఓ పాత్ర, బాధ్యతల పైన శిక్షణలు ఇవ్వడం జరిగింది.
- జిల్లా, మండలస్థాయి వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ శాఖల అధికారులను కలుసుకుని, సత్ సంబంధాలను ఏర్పరచుకోవడం
- కొత్త మండలాలను హెచ్ ఓ నుండి రెడ్డి గారు, మధుమూర్తి గారు, మంజరిగారు, నందిని గారు సందర్శించి వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ శాఖల అధికారులను కలిసి చర్చించారు.
- సంబంధిత మండలాలలో అవసరమైన ప్రాధమిక సమాచారాన్ని సేకరించారు.
- ప్రతి మండలంలోను కనీసం 5 పంచాయితీలను ప్రాథమిక అర్హతల ఆధారంగా గుర్తించి, గ్రామాలను సందర్శిస్తూ, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుకు అవసరమైన వ్యవస్థాపకులను గుర్తిస్తున్నారు.
- చిత్తూరు జిల్లాలో ఐదు మండలాలలో వ్యవస్థాపకులకు రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు ప్రాముఖ్యత గురించి శిక్షణలు ఇచ్చారు.

◆ వ్యవస్థాపకుల ద్వారా గ్రామాలలో సామాజిక సమీకరణ, సభ్యత్వ నమోదుపైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

◆ తద్వారా ఇప్పటివరకు అనంతపురం జిల్లాలో 45 మంది, పెద్ద పప్పూరు మండలములో 25 మంది, తాడిపత్రి మండలములో 20 మంది రైతులు.

◆ చిత్తూరు జిల్లాలో 266 మంది, సోమల మండలములో 74 మంది, తంబళ్ళపల్లె మండలంలో 70 మంది, పెద్ద తిప్ప సముద్రంలో 52 మంది, పెద్దమండ్యంలో 50 మంది మంది రైతులు వాటాదారులుగా చేరారు.

- చిత్తూరు జిల్లాలో 5 మండలాలలో రైతులు ఎఫ్ పి ఓ లను ఏర్పాటు చేసుకుని, బ్యాంకులో ఖాతా ప్రారంభించి, వాటా ధనాన్ని బ్యాంకులో జమ చేస్తున్నారు.



- చిత్తూరు జిల్లాలో 5 మండలాలలో ఎఫ్ పి ఓ లు సహకార సంఘాల చట్టం క్రింద రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఆన్ లైన్‌లో నమోదు చేసికొన్నారు.
- అన్నింటికీ పేర్లు నమోదుకు డిసిఓ గారు ఆమోదం తెలిపారు.
- అన్ని జిల్లాలలోనూ డిసెంబరు 23వ తేదీన జాతీయ రైతు దినోత్సవమును జరుపుకున్నారు.

■

# నాబార్డ్ ఆధ్వర్యంలో సంఘాల సభ్యులకు అవగాహన

– షేక్ బాబా





**తె**లంగాణా రాష్ట్రంల్లో ఆధ్వర్యంలోని స్వయం సహాయ సంఘాలకు నాబార్డ్ తెలంగాణా ప్రాంతీయ కార్యాలయం ఆర్థిక సహాయంతో 2020 నవంబర్ 5వ తేదీ నుంచి 2020 డిసెంబర్ 12వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలను ఏపిమాస్ నిర్వహించింది. 10 జిల్లాలకు చెందిన 750 గ్రామ సంఘాల నుంచి 7,544 స్వయం సహాయ సంఘాలకు చెందిన 13.274 మంది లీడర్లు, సభ్యులు ఈ అవగాహన కార్యక్రమాలలో పాల్గొన్నారు.

**ఆ పది జిల్లాలు :** సంగారెడ్డి, యాదాద్రి, జనగాం, భద్రాచలం, కామారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, సూర్యాపేట, జోగులాంబ గద్వాల్, జయశంకర్ భూపాలపల్లి. ఈ పది జిల్లాలలో ప్రతి జిల్లా నుండి ఒక్కొక్క మండలాన్ని డిఆర్డిఓ గారు ఎంపిక చేసి, ఆ మండలాలలో ఏ గ్రామాలలోని సంఘాలకు అవగాహన అవసరమో నిర్ణయించగా ఆ గ్రామాలలోని సంఘం లీడర్లకు, సంఘం సభ్యులకు అవగాహన కార్యక్రమాల బాధ్యతను ఏపిమాస్ చేపట్టింది.

శ్రీ నవీన్ నేతృత్వంలో 12 మంది శిక్షకులతో కూడిన ఏపిమాస్ బృందం ప్రతిరోజు ఉదయం 5 గ్రామాలలో, మధ్యాహ్నం 5 గ్రామాలలో మూడు గంటలపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. స్వయంసహాయ ప్రోత్సాహక సంస్థలైన సెర్ప్, నాబార్డ్, ఏపిమాస్ యిచ్చే శిక్షణల గురించి, జీవనోపాధులు, సంస్థల నిర్మాణం, సంస్థల బలోపేతం, బీమాసేవలు, రైతులకు అందించే సేవలు, పేదరిక నిర్మూలన కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంఘాలకు బ్యాంకులతో అనుసంధానం, స్త్రీనిధి వినియోగం, పుస్తకాల రకాలు, పుస్తకాల నిర్వహణ మొదలైన అంశాల గురించి పంచ సూత్రాల రూపంలో ఈ సమావేశాలలో అవగాహన కల్పించడం జరిగింది.

**పంచ సూత్రాలు**

1. నియమిత సమావేశాలు 2. నియమిత పొదుపులు 3. అంతర్గత అప్పులు తీసుకోవడం 4. అప్పుల చెల్లింపు 5. పుస్తక నిర్వహణ

ఈ పంచసూత్రాల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఎస్ఎన్వి పోస్టర్స్‌ను చూపి, ఒక్కొక్క అంశాన్ని అర్థం అయ్యేట్లు (ఒక కథ, రోల్ ప్లే రూపంలో – ఆటలతో – పటాలతో) వివరించడం జరిగింది.

**పోస్టర్లు, నినాదాలు**

పొదుపు లేకుంటే ముసలితనం శాపం – పొదుపు వుంటే సంతోషం, గౌరవం ; మన లెక్కలు మనమే రాద్దాం – ఆధారపడటం ఇక మానేద్దాం ; ఎప్పటి లెక్కలు అప్పుడే రాద్దాం – లోటుపాట్లు లేకుండా చూద్దాం ; లెక్కలను తనిఖీ చేసుకుందాం – తప్పులను సరిదిద్దుకుందాం ; అప్పుకు వడ్డీ చెల్లిద్దాం – పొదుపులపై వడ్డీ పొందుదాం ; ఒక్క చీడపురుగుతో పంటంతా పాడు – ఒక్క బకాయిదారుతో సంఘానికి కీడు; సంఘాలు మనవే, సమస్యలు మనవే, పాలన మనదే, నియంత్రణా మనదే. పోస్టర్లలో కళ్ళకు కట్టినట్టు చిత్రించిన ఈ నినాదాలను ప్రతి సభ్యురాలితో చేయించి కార్యక్రమాన్ని ముగించడం జరిగింది.





**జిల్లాలవారీగా అవగాహన కార్యక్రమంలో హాజరైన సంఘాలు, సభ్యుల వివరాలు**

| క్ర.సం | జిల్లాలు | మొత్తం సంఘాలు | హాజరైన సంఘాలు | పాల్గొన్నవారు |
|---|---|---|---|---|
| 1. | భూపాలపల్లిములుగు | 1969 | 867 | 1501 |
| 2. | గద్వాల్ | 1406 | 611 | 1191 |
| 3. | జనగాం | 2326 | 1005 | 1379 |
| 4. | కామారెడ్డి | 1213 | 720 | 1365 |
| 5. | రంగారెడ్డి | 2292 | 839 | 1255 |
| 6. | సంగారెడ్డి | 1398 | 579 | 1260 |
| 7. | సూర్యాపేట | 2393 | 861 | 1368 |
| 8. | వికారాబాద్ | 1186 | 520 | 1246 |
| 9. | యాదాద్రి | 1759 | 784 | 1374 |
| 10. | భద్రాద్రి కొత్తగూడెం | 1658 | 758 | 1338 |
| | **మొత్తం** | **17600** | **7544** | **13.274** |

**జిల్లాల వారీగా సంఘం లీడర్లు / సంఘం సభ్యుల హాజరు శాతం**

| క్ర.సం | జిల్లాలు | నాయకులు | సభ్యులు | మొత్తం | నాయకుల శాతం | సభ్యుల శాతం |
|---|---|---|---|---|---|---|
| 1. | భద్రాద్రి కొత్తగూడెం | 743 | 595 | 1338 | 56% | 44% |
| 2. | భూపాలపల్లి ములుగు | 786 | 715 | 1501 | 52% | 48% |
| 3. | గద్వాల్ | 587 | 604 | 1191 | 49% | 51% |
| 4. | జనగాం | 843 | 536 | 1379 | 61% | 39% |
| 5. | కామారెడ్డి | 737 | 628 | 1365 | 54% | 46% |
| 6. | రంగారెడ్డి | 567 | 688 | 1255 | 45% | 55% |
| 7. | సంగారెడ్డి | 482 | 778 | 1260 | 38% | 62% |
| 8. | సూర్యాపేట | 726 | 642 | 1368 | 53% | 47% |
| 9. | వికారాబాద్ | 510 | 736 | 1246 | 41% | 59% |
| 10. | యాదాద్రి | 621 | 750 | 1371 | 45% | 55% |
| | మొత్తం | 6602 | 66.72 | 13274 | | |

బాధలు అందరికీ వుంటాయి, కొందరు కన్నీటితో వెల్లడిస్తారు, మరికొందరు చిరునవ్వుతో కప్పేస్తారు

# చిరుధాన్యాలు, పోషకాహారంపై ఏపిమాస్ శిక్షణ

– లిఖిత శ్రీరాం, ఫక్రున్నీ

ఏపిమాస్ నిర్వహణలోని 'పాడి పంటలు' ప్రాజెక్టులో భాగంగా చిత్తూరు జిల్లాలో, క్లైమేట్ స్మార్ట్ విలేజ్ ప్రాజెక్ట్‌లో బాగంగా అనంతపురం జిల్లాలోని ఏపిమాస్ కార్యక్షేత్రాల స్థాయిలో నవంబర్ , డిసెంబర్ నెలలలో మహిళా రైతులకు చిరుధాన్యాల (కొర్ర, రాగులు, జొన్నలు, సజ్జలు, సామలు), ప్రాముఖ్యత, వాటితో తయారుచేసుకునే వివిధ రకాల వంటకాలు, పోషకాహారం పెంపుదల, ఆరోగ్య సంరక్షణపై శిక్షణ, ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు.

చిత్తూరు జిల్లాలో కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం (కె వి కె) తోడ్పాటుతో మొదటి దశలో డిసెంబర్ 7 నుండి 10 వ తేదీ వరకు నాలుగు మండలాల మహిళా రైతులకు శిక్షణ, అవగాహన సదస్సు నిర్వహించగా, రెండవ దశలో డిసెంబర్ 17 వ తేదీన మూడు గ్రామాల మహిళా రైతులకు చిరుధాన్యాల వినియోగంపై ఆహార మేళా (ప్రదర్శన) నిర్వహించారు.

అనంతపురం జిల్లాలో క్లైమేట్ స్మార్ట్ విలేజ్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మహిళా గ్రామ సంఘం సభ్యులకు, స్వయం సహాయక సభ్యులకు, అంగన్వాడి కార్యకర్తలకు పోషకాహారం పెంపుదల గురించి, గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణ గురించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**చిత్తూరు జిల్లా కలికిరిలో ...**

కలికిరి 'కృషి విజ్ఞాన కేంద్రం' (కేవికె) భాగస్వామ్యంలో డిసెంబర్ 7 నుండి 10 వరకు వరకు చిరుధాన్యాల (కొర్ర, రాగులు, జొన్నలు, సజ్జలు, సామలు) ప్రాముఖ్యత, వాటితో తయారుచేసుకునే వివిధ రకాల వంటకాలపై శిక్షణ, ప్రదర్శన నిర్వహించారు. చిరుధాన్యాల వినియోగం, ప్రాసెసింగ్‌తో గ్రామీణ మహిళల జీవనోపాధులను, ఆర్థిక పరిస్థితులను, జీవనోపాధులను మెరుగుపర్చడం, వ్యక్తిగత సామాజిక అభ్యున్నతి సాధించడం అనేవి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

ఈ శిక్షణ కార్యక్రమంలో చిరుధాన్యాల ప్రాసెసింగ్ విలువ ఆధారిత ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే అవకాశాలపై ప్రత్యేక ప్రసంగాలు జరిగాయి.

ఈ కార్యక్రమానికి 4 మండలాల (కురబలకోట, కలికిరి, వాల్మీకిపురం మరియు నిమ్మనపల్లి) ఎఫ్‌పిఓల నుండి 15 మంది మహిళా రైతులు పాల్గొన్నారు. కలికిరి కృషి



విజ్ఞాన కేంద్రంనుండి శాస్త్రవేత్త, పోషకాహార నిపుణులు శ్రీమతి జ్యోతి గారు ప్రధాన శిక్షకురాలిగా పాల్గొని చిరుధాన్యాల ఆరోగ్య ప్రయోజనాలను తెలిపారు.

శిక్షణ కార్యక్రమం మొదటిరోజున అన్నిరకాల చిరుధాన్యాలతో పొడి కొట్టి, దానితో లడ్డు, రెండవ రోజున బూంది, మూడవ రోజున మురుకులు, నాల్గవ రోజున కేకును తయారుచేయడంతోపాటు, వాటి ప్యాకేజింగ్, విలువలతో కూడిన వివిధ ఉత్పత్తుల ప్రాసెసింగ్ నేర్చుకున్నారు. దానిని ఆహారంగా తీసుకోవడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను రైతులు తెలుసుకున్నారు.

పైన పేర్కొన్న వివిధ ఉత్పత్తులు పాల్గొనేవారికి చేత తయారీ చేపిస్తూ శిక్షణ ఇచ్చారు. మొదట మహిళా రైతుల చేత వేర్వేరు వంటకాలను చిన్న పరిమాణంలో తయారు చేయించి, ఆ ఆహార పదార్థాల ప్రాముఖ్యత, నాణ్యతతో

తయారీ, పాటించవలసిన పరిశుభ్రత గురించి వివరాలు తెలియజేశారు. తయారుచేసిన ఉత్పత్తులను ఎల్‌డిపిఇ, హెచ్‌డిపిఇ కవర్లను ఉపయోగించి ప్యాక్ చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరికీ కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ రెడ్డికుమార్ సర్టిఫికెట్లు అందజేశారు. మహిళా రైతులందరూ వారి గ్రామాలలో తోటి రైతులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.

**పూజారిపల్లిలో ఆహార మేళా**

పూజారివారిపల్లి గ్రామంలోని గంగమ్మ దేవాలయంలో డిసెంబర్ 17న చిరుధాన్యాలపై 'ఆహార మేళా' నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మూర్తి నాయినిపల్లి, పూజారివారిపల్లి, ఎగువబోయపల్లి మహిళా



రైతులు హాజరయ్యారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం న్యూట్రిషనిస్ట్–సైంటిస్ట్ శ్రీమతి జ్యోతి పాల్గొని, చిరుధాన్యాల ప్రాధాన్యత వాటి వినియోగం వల్ల కలిగే చక్కని ఆరోగ్యాన్ని గురించి వివరించారు.

జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ హెడ్‌మిస్ట్రెస్ శ్రీమతి త్రివేణి, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నుండి స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి మునివెంకటమ్మ , రైతు సంఘం అధ్యక్షులు శిరీష గారు, మల్లమ్మ గారు, రవణమ్మ గారు, అనసూయ గారు ఈ కార్యక్రమంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నారు. ఏపీమాస్ సంస్థ నుండి శ్రీ ప్రహల్లాద గారు కూడా ఈ సదస్సులో పాల్గొని తమ ఆలోచనలను అందరితో పంచుకున్నారు.

ఈ సదస్సులో పాల్గొన్న రైతుమహిళలు చిరుధాన్యాలపై అవగాహనపొంది, తమ సందేహాలకు సమాధానాలను తెలుసుకున్నారు. ఈ చిరుధాన్యాలను తప్పకుండా తాము రోజూ తినే ఆహారంలో చేర్చుకుంటామని వారు చెప్పారు.

**అనంతపురం జిల్లాలో**

'క్లైమేట్ స్మార్ట్ విలేజ్' కార్యక్రమంలో భాగంగా పోషకాహార పెంపుదలపై నల్లమాడ, గుడిబండ మండలాలలో నవంబర్, డిసెంబర్ నెలల్లో ఏపీమాస్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ శిక్షణ కార్యక్రమానికి పాతబత్తలపల్లి, గోపేపల్లి పంచాయతీల నుంచి స్వయం సహాయక సంఘ సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిబండ మండలంలోని పిసి గిరిలో జరిగిన కార్యక్రమంలో పిసి గిరి, సి. సి. గిరి, భైరేపల్లి గ్రామాలకు చెందిన 70 మంది మహిళా స్వయంసహాయ సంఘ సభ్యులు, ఎం.యస్. తండాలో జరిగిన కార్యక్రమంలో ఎం. ఎస్. తండా, వడ్ర హట్టి గ్రామాలకు చెందిన 35 మంది స్వయం సహాయ సంఘాల సభ్యులు, కొంకల్లు, పూజారిపల్లి, దీన్నేహట్టి, కూరుబారపల్లికి చెందిన 25 మంది సంఘ సభ్యులు, 25 మంది అంగన్వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమాల ద్వారా పోషకాహార విలువలు, వినియోగంపై శిక్షణ పొందారు.

హైదరాబాద్‌లోని ఏపీమాస్ ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన న్యూట్రిషన్ స్పెషలిస్ట్ శ్రీమతి భవాని, శ్రీ బ్రహ్మాచారి శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా అన్నిరకాల కూరగాయలు, ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, పండ్లు, చిరుధాన్యాలతో చేసినటువంటి ఆహార పదార్ధాలు, చిరుతిండ్ల లాంటివి ప్రదర్శించి, రోజువారీ ఆహారంలో వీటి ఆవశ్యకత గురించి ప్రసంగాల ద్వారా, ఆటపాటల ద్వారా వివరించారు.

శిక్షణ కార్యక్రమంలో మొదటగా శ్రీ బ్రహ్మాచారి మాట్లాడుతూ మనం రోజువారీ ఆహారంలో ఏ వయసులో ఉన్నవారు ఎంత మోతాదులో శక్తినిచ్చే పదార్ధాలు, పుష్టినిచ్చే పదార్ధాలు, రోగనిరోధక శక్తిని పెంచే పదార్ధాలు తీసుకోవాలో వివరించారు. మనం రోజూ తీసుకునే ఆహారంలో పప్పు దినుసులు, ధాన్యాలు, ఆకుకూరలు,



కూరగాయలు, వెన్న, పెరుగు, పండ్లు, పాలు, గుడ్లు, మాంసం, చేపలు వంటి వివిధ రకాల ఆహార సమూహాలు ఉండాలని, కనీసం ఐదురకాల ఆహార పదార్థాలు ఉంటే మనిషికి ఆరోగ్యం బాగుటుందని క్లుప్తంగా వివరించారు.


ఏపిమాస్ న్యూట్రిషన్ ప్రాజెక్ట్ మేనేజేర్ భవాని గారు మాట్లాడుతూ మన రోజువారీ ఆహారంలో వుండవలసిఉన పదార్థాల గురించి వివరించడంతోపాటు, గర్భిణులు తీసుకోవలసిన ఆహార పదార్థాల గురించి, పాటించవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఒక పంట పండించడానికి మొదటినుంచి పంట కోత వరకు ఎటువంటి పద్ధతులు పాటిస్తామో, జాగ్రత్తలు తీసుకుంటామో, అలాగే గర్భధారణ జరిగినప్పటినుంచి బిడ్డ పుట్టిన తర్వాత, బాలింతగా ఉన్నపుడు, బిడ్డ రెండు సంవత్సరముల వరకు తల్లీ బిడ్డ ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి, ఏ ఆహారం తీసుకోవాలి అనే అంశాలను క్లుప్తంగా వివరించారు. తర్వాత సభ్యులతో సరైన ఆహారం తీసుకోకపోతే కలిగే అనారోగ్య సమస్యల గురించి వివరణాత్మకంగా తెలిపే వైకుంఠ పాళి ఆట ఆడించారు.

ఏపీమాస్ డైరెక్టర్ శ్రీ జయరాం మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో మహిళా ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుంది. కావున మహిళలు తమ కుటుంబానికి కావలసిన కూరగాయలను, ఆకుకూరలను పెరటితోటలలో పెంచి మంచి తాజా ఆహారాన్ని తాము, తమ కుటుంబ సభ్యులు తీసుకుని, ఆరోగ్యాన్ని మెరుగు పరచు కోవాలని సూచించారు. క్లైమేట్ స్మార్ట్ విలేజ్ ప్రాజెక్ట్‌లో భాగంగా ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్ వాడి కేంద్రాలకు, పాఠశాలలకు, గ్రామ పంచాయతీలకు చెత్త బుట్టలను (డస్ట్‌బిన్స్) శ్రీ జయరాం పంపిణీ చేశారు.

ఏపీమాస్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీ గోపాలరాజు, వెలుగు ఏ. పి. యం. ఏరియా కో-ఆర్డినేటర్, అంగన్వాడీ సూపర్‌వైజర్ సంయుక్త ఆధ్వర్యంలో గుడిబండలో అనిల్‌కుమార్ గారు, నల్లమాడలో రాజశేఖర్ రెడ్డి గారు, ఫక్రున్నీ గారు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఏపీమాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు లిఖిత మరియు నివా ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు.

వివిధ పద్దతులలో, ఎక్సర్‌సైజుల ద్వారా ఆట పాటల ద్వారా శిక్షణా కార్యక్రమంలో ఆరోగ్య సూత్రాలు, తీసుకోవలసిన ఆహారం, తల్లీబిడ్డ ఆరోగ్య నియమాలు మొదలైన విషయాలు తెలుసుకున్నామని శిక్షణకు హాజరైన మహిళా సభ్యులు సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించినందుకు ఏపీమాస్ సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు.

పూజారివారిపల్లి గ్రామంలోని గంగమ్మ దేవాలయంలో డిసెంబర్ 17న చిరుధాన్యాలపై 'ఆహార మేళా' నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మూర్తి నాయిని పల్లి, పూజారివారిపల్లి, ఎగువబోయపల్లి మహిళా రైతులు హాజరయ్యారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం న్యూట్రిషనిస్ట్-సైంటిస్ట్ శ్రీమతి జ్యోతి పాల్గొన్నారు. ■



# 'వాష్' కార్యక్రమాల వ్యూహాత్మక అమలు !

- ఎల్ భవాని

తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వాష్ (నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత) పట్ల అవగాహన కోసం రాష్ట్ర స్థాయిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్), స్త్రీ నిధి వంటి సంబంధిత ఆర్థిక సంస్థలతో చర్చించి, జిల్లా స్థాయిలో కలెక్టర్, వెలుగు, మెప్మా అధికారులను కలుసుకుని, వారి అనుమతితో అనతపురం జిల్లలో మొదట ప్రయోగాత్మకంగా (పైలట్) మూడు మండలాలలో



1. గుమ్మగట్ట -వెలుగు,
2. పామిడి - మెప్మా.
3. కళ్యాణదుర్గం -మెప్మా ) చేపట్టడం జరిగింది.

## క్షేత్ర స్థాయి సందర్శన, సమావేశాలకు హాజరు

అనుమతుల తర్వాత ఆ ప్రదేశాలకు వెళ్లి వారి అధికారులకు అనుమతుల పత్రం అందజేసి, మొట్టమొదటగా ఆ ప్రదేశాలలో ఉండే స్వయం సహాయక సంఘ సభ్యుల వివరాలను సేకరించాము. వాష్ పైన ఇంతకుముందు ఏవైనా సమావేశాలు నిర్వహించారా లేదా అనే విషయంపై మహిళా సంఘ సభ్యులతో మాట్లాడడం జరిగింది. ఆరోగ్యం, పారిశుధ్య విషయాలతో పాటు వారు వారికి వచ్చిన రుణాలను సక్రమంగా ఉపయోగించారా లేదా అనే విషయాన్ని కూడా తెలుసుకోవటం జరిగింది. ఆయా సంఘాలలో, వాడల్లో నీరు, పారిశుధ్యం, పరిశుభ్రతకు సంబంధించిన అవసరాలు ఏవిధంగా ఉన్నాయో అడిగి తెలుసుకోవటం జరిగింది.

## వాష్ వాట్స్ ఆప్ గ్రూప్

సంఘ సమావేశాలు జరుగుతున్నప్పుడు ఆర్ పి లకు ఏవైనా అనుమానాలు, సందేహాలు కలిగినపుడు ఆయా సందేహాలు నివృత్తి చేయడానికి అందరికి కలిపి ఒక వాష్ వాట్స్ ఆప్ గ్రూప్ తయారు చేయడం జరిగింది. అందులో ఇంతకు ముందు చేసిన వాష్ రుణాల గూర్చి, తీర్మానాల గూర్చి ఫోటోలతో సహా చూపించడం జరిగింది. అందులో ఆర్ పి లు తమ సంఘ సమావేశాలలో ఏవిధంగా సభ్యులకు అవగాహన కల్పిస్తున్నారో ఫోటో పెట్టడం జరుగుతుంది. ఈ విధంగా ఆర్ పి లు అందరు సంఘటితంగా వాష్ పైన అవగాహన మహిళలకు కల్పిస్తారు. అలాగే వాష్ ఉత్పత్తులపై ప్రచారం కల్పిస్తారు.

## వి ఓ సమావేశాలకు హాజరు

వి ఓ సమావేశాలు జరుగునప్పుడు ఆ సమావేశాలకు హాజరయ్యి వాష్ పైన అవగాహన ఆ గ్రామ సంఘాలకు అవగాహన కల్పించడం మరియు వాష్ ఉత్పత్తుల పైన అవగాహన యానిమేటర్లు ఏ విధంగా చెప్తున్నారో తెలుసుకుని, ప్రోత్సహించడం.

## వివిధ వ్యూహాలు:

1. సంఘ సభ్యులకు ఎప్పుడు అప్పులు తీసుకుంటారో తెలుసుకుని వారిని గుర్తించి వారికి వాష్ యొక్క ఆవశ్యకతను గూర్చి తెలిపి, వారికి వచ్చిన ఋణంలో కొంత ధనం వాష్ ఉత్పత్తులపైన ఉపయోగించేలా చేయడం.
2. కొత్తగా గృహాలు మంజూరైన వారికి ఋణం వస్తుంటే మాన్ని వసతులు గల మరుగుదొడ్డి, మంచి నీటి యొక్క అవసరం, ఆవశ్యకత తెలిపి మరుగుదొడ్డి నిర్మాణం కొరకు మరియు వాటర్ ఫిల్టర్ తీసుకోవటంలో ప్రోత్సహించడం.

3 ఆర్ పి లు వారి యొక్క క్లస్టర్లలో ఉన్న మరుగుదొడ్డి మరమ్మత్తు అవసరం ఉన్న గృహాలను గుర్తించమని తెలపడం, సమావేశాలలో వారిని ప్రత్యేకంగా వాష్ ఉత్పత్తులు వాడి మరమ్మత్తు చేయమని చెప్పడం.

4. మాస నివేదిక జిల్లా స్థాయి అధికారులకు చూపిన తర్వాత అవగాహన కార్యక్రమాలను జిల్లా స్థాయిలో చేయడానికి అనుమతులను పొందడం.

**ప్రత్యేక వ్యూహాలు:**

1. కాలేజీ విద్యార్థులతో కలిసి సామజిక మాపింగ్ చేయడం. అందులో ఎవరెవరికి మరుగుదొడ్డి అవసరం ఉందో, ఎవరెవరికి వాష్ ఉత్పత్తులు అవసరం అవుతాయో గుర్తించడం.
2. గుర్తించిన అంశాలను స్థానికి మహిళా సంఘ ఆర్ పి లకు తెలిపి ప్రత్యేకంగా వారు ఋణం వచినప్పుడు ఆ వాష్ ఉత్పత్తులపై రుణాన్ని ఉపయోగించుకోవడం కోసం మహిళలను ప్రోత్సహించడం.



3. జిల్లా స్థాయిలో పని చేస్తున్న వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవడం
4. వివిధ రైతు సహకార సమాఖ్యల సమావేశాలలో పాల్గొని సి ఆర్ పి లకు అవగాహన కల్పించి వాష్ ఉత్పత్తులను ప్రోత్సహించడం.

**శిక్షణా కార్యక్రమాలు**

1. మొదటిగా జి హెచ్ ఎం సి పరిధిలో క్షేత్రస్థాయిలో నీటి నాణ్యతను పరీక్షించే స్వయం సహాయక సంఘ సభ్యులకు (80 మంది) నీరు, పారిశుధ్యం మరియు పరిశుభ్రత అంశాలు పై శిక్షణను ఇవ్వటం జరిగింది.
2. నాబార్డ్ సంస్థ సహకారంతో తెలంగాణాలో ఐదు జిల్లాలలో (కామారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ మరియు యదాద్రి) నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత అంశాలపై స్వయం సహాయక సంఘ సభ్యులకు/ లీడర్లుకు శిక్షణను ఇవ్వటం జరిగింది.
3. అదేవిధంగా చిత్తూరు జిల్లాలో ఏపిమాస్ అనుబంధ రైతు ఉత్పాదక సంస్థలలో సంబంధిత అధికారులు, రైతు మిత్రులకు కూడా వాష్ అంశాలపై అవగాహన నిమిత్తం ఒకరోజు శిక్షణ ఇవ్వటం జరిగింది.
4. అధికారుల పర్యవేక్షణతో ఆ ప్రదేశాలలో ఉన్న ఆర్‌పిలు, సి ఆర్ పి లు, యానిమేటర్లకు ఒక్క రోజు వాష్ పైన శిక్షణ ఇవ్వడం, వాష్ యొక్క తక్షణ అవసరం మరియు వాష్ ఉత్పత్తుల వినియోగం పైన వారికి అవగాహన కల్పించడం జరిగింది. వారు తమ సంఘ మాస సమావేశాలలో చెప్పాల్సిన అంశాలను గురించి మరియు సభ్యులకు వాష్ యొక్క అవసరం, అవగాహన గూర్చి శిక్షణలో తెలపడం జరిగింది.

"మన ఆరోగ్యం–మన చేతిలోనే" "ఆరోగ్యమే – మహాభాగ్యము'' అనే నినాదంతో ముందుకు వెళ్ళటం జరిగింది. మహిళలు పొదుపు సంఘాలలో చేరి ఎన్నో విధాలుగా ముందుకు వెళుతున్నారు. మరి ఒక కుటుంబం ఆరోగ్యమైన జీవితాన్ని కొనసాగించటానికి మంచినీరు, సక్రమమైన మరుగుదొడ్డి అవసరం ఎంతుందో వివరించడం జరిగింది. అదేవిధంగా ఇటువంటి అంశాలు విస్మరిస్తే అనారోగ్యంతో ఆసుపత్రిలో ఎంత డబ్బును ఖర్చు పెట్టవలసి వస్తుంది... ఇదే సమయంలో చిన్న చిన్న సవరణలు చేసుకుంటే ఆరోగ్యం, పొదుపులు మన దగ్గరే ఉంటాయి అని తెలియపరచటం జరిగింది.

**భవిష్యత్తులో అవకాశాలు**

స్వయం సహాయక సంఘాలకు ఋణాలు అందించే ఆర్థిక సంస్థలు అయిన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మ్మెప్మా) గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) మరియు స్త్రీ నిధి వంటి సంస్థలతోనే కాకుండా శ్రీ పద్మావతి మహిళాభ్యుదయ సంఘం (ఎస్పిఎంఎస్ తిరుపతి,

ఆంధ్రప్రదేశ్) 1992లో స్థాపించబడిన మహిళల స్వయం సహాయక బృందం యొక్క చట్టబద్ధంగా గుర్తించబడిన సమాఖ్యతో కూడా భాగస్వామ్య ప్రతిపత్తిలో భవిష్యత్తులో పని చేయుటకు తగు ప్రణాళికలు రూపొందించటం జరిగింది. అదేవిధంగా భారతదేశంలోని గ్రామీణ వర్గాలకు అధికారం ఇస్తూ పేదరికం, బాధలు మరియు అన్యాయాలను నిర్మూలించడానికి వారి పోరాటంలో వారికి మద్దతు ఇచ్చే గ్రామీణాభివృద్ధి ట్రస్ట్ (ఆర్ డి టి) అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారితో కలిసి వాష్ అంశాలు పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూ వాష్ అంశాలు మెరుగుపరుచు కునేటట్లు సంఘ సభ్యులను ప్రోత్సహించేందుకు భవిష్యత్తులో అవకాశాలు ఉన్నాయి.

వినూత్నంగా వాష్ అంశాలును కాలేజీ విద్యార్థులతో, పొదుపు సంఘాలులో ఉన్న తమ కుటుంబ సభ్యులకు అవగాన

ఒప్పందం ఏర్పాటు చేసుకొవటం జరిగింది. మరియు ఏపిమాస్ రైతు ఉత్పత్తిదారుల సంస్థల పాలకవర్గ సభ్యుల కోసం తయారు చేసిన మాడ్యూల్‌లు మరియు పోస్టర్‌లు చూసి అవి వారికి ఎంతగానో ఉపయోగపడుతాయని, వారు అట్టి శిక్షణ మాడ్యూల్‌లు మరియు పోస్టర్‌లు వారి రైతు ఉత్పత్తిదారుల సంస్థల పాలక వర్గానికి, అధికారుల కోసం సరిపడే సెట్స్ కావాలని తీసుకుని వాటిపై వారి అధికారులకు మరియు వారు ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల పాలకవర్గ సభ్యులకు శిక్షణ ప్రణాళిక ఏర్పాటు చేయటం జరిగింది.

ఇందులో భాగంగా ఏపిమాస్ ఆధ్వర్యంలో డిసెంబర్ మాసంలో ఉద్యానవన శాఖ రాష్ట్ర, జిల్లా, మండల అధికారులకు దాదాపు 50 మందికి రాష్ట్రస్థాయిలో శిక్షణ ఇవ్వటం జరిగింది. మరియు జిల్లాల వారీగా ఇప్పటివరకు నాగర్‌కర్నూల్, మహబూబాబాద్ జిల్లాలలోని పదిహేను రైతు ఉత్పత్తిదారుల సంస్థల పాలకవర్గానికి దాదాపు 120 మందికి సంస్థల ఆవశ్యకత, ఉత్తమ పద్దతులు, సంస్థాగత స్వరూపము, రూపకల్పన, సభ్యత్వము, పరిపాలన, నిర్వహణ మరియు చట్టపరమైన నిబంధనలపై వారికి అవగాహన కల్పించటం జరిగింది. మరియు రంగారెడ్డి జిల్లాలోని ఒక కార్యశాలలో పాల్గొని దాదాపు 50 మందికి అవగాహన కల్పించటం జరిగింది

అదేవిధంగా ఉద్యానవన శాఖ వారి అభ్యర్థన మేరకు ఏపిమాస్ సిబ్బంది 2021 జనవరి మాసంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థల పాలకవర్గానికి దాదాపు ఇంకా ఆరు జిల్లాలైన వనపర్తి, జగిత్యాల, మంచిర్యాల, ఖమ్మం, కొత్తగూడెం, నిజామాబాద్ జిల్లాలలో శిక్షణ తేదీలను ఖరారు చేసినారు. తెలంగాణ ఉద్యానవన శాఖ ప్రధాన కార్యాలయం అధికారులు శ్రీ బాబు గారు, శ్రీమతి లతా గారు, శ్రీ సురేందర్ గారు, శ్రీమతి సునీత గారు దగ్గరుండి వారే పర్యవేక్షిస్తూ, వారు స్వయంగా పాల్గొంటున్నారు.

ఇట్టి శిక్షణ కార్యక్రమాలను ఏపిమాస్ యం.డి. శ్రీ సి.యస్ రెడ్డి గారి సహకారంతో ఏపిమాస్ నుండి శ్రీ జి. శ్రీనివాస్, శ్రీ పి. గంగాధర్ గారు మరియు టీం సభ్యులు ఇందుకోసం పని చేయటం జరుగుతున్నది. ■

**తెలంగాణా సహకార నేతకు రాష్ట్రాల సహకార బ్యాంకుల జాతీయ ఫెడరేషన్ ఛైర్మన్ పదవి**





*తెలంగాణా రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టి ఎస్ సి ఏ బి) అధ్యక్షుడు శ్రీ కె. రవీంద్రరావు ఇటీవల ముంబైలో జరిగిన రాష్ట్రాల సహకార బ్యాంకుల ఫెడరేషన్ (ఎన్ ఏ ఎఫ్ సి ఓ బి) పాలకవర్గ సమావేశంలో ఆ ఫెడరేషన్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారు. ఈ ఫోటో ఆ సందర్భంలోనిదే.*


# బీహార్‌లో 29 ఏళ్ళుగా సుశిక్షణ 'ఓంకారం'!

– జి. శ్రీనివాస్

**బీ**హార్ రాష్ట్రంలోని సార్నా జిల్లాలోని ఒక మారుమూల గ్రామమైన మురలి బసంత్పూర్‌లో శ్రీ జయశంకర్ సింగ్, శ్రీమతి మహేశ్వరిదేవి దంపతులకు 1962 జనవరి 4న జన్మించిన శ్రీ ఓంకార్ ప్రసాద్ సింగ్ సామాజిక శాస్త్రంలో పట్టా పొంది తనకు నచ్చిన సేవా రంగంలో జీవనయానం సాగిస్తున్నారు. దాదాపు రెండు దశాబ్దాలపాటు ఇతర వివిధ సంస్థలలో (దీపయతన్, అభియాన్, ప్రియా సంస్థ అనుబంధ సంస్థ సేన్ కోర్డ్ లాంటి సంస్థలలో) పని చేసి ఎంతో అనుభవం గడించిన శ్రీ ఓంకార్ 2009లో ఏపిమాస్‌లో కెపాసిటి బిల్డింగ్ ఆఫీసర్‌గా చేరి ప్రస్తుతం కెపాసిటి బిల్డింగ్ మేనేజర్‌గా బీహార్ రాష్ట్రంలో అనేక శిక్షణలు, అధ్యయనాలు, సంబంధిత వివిధ అంశాలపై స్వబోధిని, శిక్షణ మార్గదర్శిని వంటి పుస్తకాల రూపకల్పన మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.




శ్రీ ఓంకార్ ప్రసాద్ సింగ్ ప్రస్తుతం ఏపిమాస్ కెపాసిటి బిల్డింగ్ ఆఫీసర్‌గా బీహార్ రాష్ట్రంలో జీవిక మిషన్ సంస్థ సహకారంతో మహిళా సంఘాల, సంస్థల బలోపేతం కోసం ఎంత గానో కృషి చేస్తున్నారు. గతంలో పంచాయతీరాజ్ వ్యవస్థలో పనిచేసిన అనుభవం, గ్రామీణ సంస్థల పరిపాలన, సంస్థల అభివృద్ధి లాంటి విషయాలపై ఉన్న అవగాహన గ్రామీణ , పట్టణ ప్రాంతాలలో స్వయం సహాయ సంఘాలను బలోపేతం చేయడంలో ఆయనకు యెంతగానో ఉపయోగపడుతున్నాయి.



- ఏపిమాస్ ప్రతినిధిగా ఔరంగాబాద్ జిల్లాలో రెండు బ్లాక్‌లలో మహిళా సంఘాల అభివృద్ధితో ప్రారంభించి, అదే జిల్లాలోని ఐదు బ్లాక్‌లలో పని చేయటానికి, అనంతరం ఏపిమాస్ అనుబంధ సంస్థ 'మహిళా వికాస్ నిగమ్' తో కలసి 12 బ్లాక్‌లలో టీమ్ లీడర్‌గా కూడా శ్రీ ఓంకార్ పని చేశారు.
- తదుపరి జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎదిగి బీహార్ రాజధాని పాట్నాలో శిక్షణ కార్యక్రమాలు చూసే అవకాశాన్ని పొందారు. పాట్నా నగరంలో కేంద్రంగా నాబార్డ్ ఆధ్వర్యంలో పనిచేసే 150 సంస్థలకు చెందిన దాదాపు 200 మంది సిబ్బందికి, 900 మంది మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ ఇచ్చారు.
- బీహార్ లోని ఆజీవిక మిషన్ వారితో పనిలో భాగంగా దాదాపు 1100 మంది మహిళా సంఘాల నాయకురాళ్ళకు, సభ్యురాళ్ళకు, 300 మంది సిబ్బందికి, కార్యకర్తలకు వివిధ అంశాలపై శిక్షణ యిచ్చారు.
- రాష్ట్రస్థాయిలో అనేక వర్క్ షాప్‌లు నిర్వహించారు.
- సి.ఆర్.పి వ్యూహంలో భాగంగా పటిష్ఠ శిక్షణల ద్వారా రిసోర్స్ పర్సన్స్‌ను తయారుచేసి, వారి ద్వారా సంఘ సభ్యులకు శిక్షణ ఇప్పించారు.
- బీహార్‌లోని వివిధ స్వచ్ఛంద సంస్థల సిబ్బందికి జీవనోపాధులపై శిక్షణ ఇచ్చారు.
- శిక్షణలు యివ్వడమే కాకుండా ముఖ్యంగా మహిళా సంఘాలకు, స్వయం నియంత్రణ

(మిగతా 21వ పేజీలో)

# నిత్య సహాయ కార్యక్రమాల సరోజమ్మ!

– రామసముద్రం ఏపిమాస్ బృందం

సాధారణ రైతు కుటుంబంలో జన్మించి స్వయం సహాయక సంఘంలో చేరి గ్రామ సంఘం అధ్యక్షురాలిగా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా, రైతుమిత్రగా అంచెలంచెలుగా ఎదిగి మండల రైతు ఉత్పత్తిదారుల సంస్థ చేపట్టిన వివిధ కార్యక్రమాలను తమ పంచాయతీలోని సభ్యులందరికి చేరవేయడంతో పాటు, ప్రభుత్వం చేపట్టిన వివిధరకాల కార్యక్రమాలను అర్హులకు అందించడంలో కీలకపాత్ర పోషించడమే గాక, రామసముద్రం మండలంలో ఏపిమాస్ ద్వారా చేపట్టిన అనేక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని శ్రీమతి జి.సరోజమ్మ ఆదర్శంగా నిలిచారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా రామ సముద్రం మండలం, కాప్పల్లి పంచాయతీ గజ్జలవారిపల్లి నివాసియైన శ్రీమతి సరోజమ్మ నూతన సంవత్సరారంభం సందర్భంగా తమ మనోభావాలను రామసముద్రం ఏపీమాస్ బృందంతో పంచుకున్నారు.




శ్రీమతి సరోజమ్మ చిత్తూరు జిల్లా మదనపల్లి మండలం దండువారిపల్లికి చెందిన శ్రీ వెంకటరమణారెడ్డి, శ్రీమతి పద్మావతమ్మ గార్ల మొదటి సంతానం. 1981లో గజ్జలవారిపల్లికి చెందిన శ్రీ వాసుదేవరెడ్డి గారితో జరిగిన వివాహంతో ఆమెకు రామసముద్రం మండలంతో జీవితకాల అనుబంధం ఏర్పడింది. వివాహమైనప్పటి నుండి రామసముముద్రం మండలంలో స్వయం సహాయక సంఘ కార్య క్రమాలలో ఆమె చురుకుగా పాల్గొంటూ వచ్చారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు. ఒక కుమార్తె. ముగ్గురిని సమానంగా డిగ్రీ వరకు చదివించారు. ఇద్దరు అబ్బాయిలు బెంగళూరులో ఉద్యోగాలు చేస్తున్నారు. కుమార్తెకు వివాహమైంది.



**స్వయం సహాయ ఉద్యమంలో చురుకైన పాత్ర**

శ్రీమతి సరోజమ్మ 2005వ సంవత్సరంలో శ్రీలక్ష్మీ నరసింహ మహిళా సంఘంలో సభ్యురాలిగా చేరి 2011లో కాప్పల్లి గ్రామ సంఘం అధ్యక్షురాలిగా, 2012లో రామసముద్రం మహిళా సమాఖ్య అధ్యకురాలిగా ఎన్నికై మహిళా స్వయం సహాయ రంగానికి ఆమె ఎంతగానో సేవలు అందించారు. కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్‌గా పని చేసి దాదాపు 1000 మంది మహిళా రైతులలో పాల డైరీల ఏర్పాటు చైతన్యాన్ని రగిలించారు.

**ఏపిమాస్‌తో అనుబంధం**

రామసముద్రం మండలంలో ఏపిమాస్ సంస్థ 2016 సంవత్సరం నుండి హరిత వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాలలో రైతు సంఘాలను, పంచాయతీ స్థాయిలో గ్రామ రైతు సంఘాలను ఏర్పాటు చేసింది. రైతు సంఘంలో సభ్యురాలిగా, రైతుమిత్రగా శ్రీమతి సరోజమ్మ 140 మంది రైతులను కాప్పల్లి గ్రామ రైతు సంఘంలో సభ్యులుగా చేర్చారు.

టమాట విలువ గొలుసు కార్యక్రమాలలో భాగంగా ఏపిమాస్ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని తమ గ్రామంలోనే ముందుగా ప్రారంభించేలా శ్రీమతి సరోజమ్మ కృషిచేస్తుంటారు. గ్రామ రైతు సంఘం ద్వారా రైతులకు నాణ్యమైన పశువుల దాణాను సరసమైన ధరలకు అందించుటకు శాయ శక్తులా పని చేస్తున్నారు. మండలంలోని మారుమూల ప్రాంత రైతులకు కూడా ఏపిమాస్ సేవలు అందాలన్న సదుద్దేశంతో

నీవు మంచి చేసినా తోటివారు నిన్ను స్వార్థపరుడని, కుతంత్రుడని విమర్శించవచ్చు; అయినా మంచే చెయ్యి



నల్లచిన్నేపల్లి, బురుజుపల్లి, అజ్జమరెడ్డిపల్లి వంటి కుగ్రామాలను కూడా తాను సందర్శించి, అక్కడి రైతులను ఉత్సాహపరచి ఏపీమాస్ సిబ్బందిని అక్కడికి పిలిపించి రైతులకు సేవలందించడానికి ఎంతగానో తపన పడుతుంటారు.

గ్రామ రైతు సంఘాల, మండల రైతు ఉత్పత్తిదారుల సంస్థ బలోపేతం కోసం ఏపిమాస్ సిబ్బంది నిర్వహించిన దాదాపు డజను శిక్షణలకు, చేపట్టే ప్రతి సమావేశానికి శ్రీమతి సరోజమ్మ తప్పనిసరిగా హాజరై తమ గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, సత్వర పరిష్కార చర్యలకు తమ వంతు కృషి చేస్తుంటారు.

తమ భర్త సహకారంతో తమ గ్రామ రైతు సంఘం లోని మొత్తం 140 మంది సభ్యులలో 120 మందికి ఏదో ఒక కార్యక్రమం ద్వారా (ప్రభుత్వ సబ్సిడీ పథకం, ఏపిమాస్ అందించే పశువుల దాణా, ఎరువులు మొదలైనవి) లబ్ధి చేకూర్చడం జరిగిందని సరోజమ్మ సంతోషంగా తెలిపారు.

కరోనా మహమ్మారి విజృంభించిన విపత్కాలంలో ఏపిమాస్ చేపట్టిన టమాట మార్కెటింగ్ ద్వారా దాదాపు 50 కుటుంబాల వారికి మేలు చేకూర్చినట్టు ఆమె తెలిపారు. ఇంతే కాకుండా తాము కూడా ప్రభుత్వ సబ్సిడీతో 5 లక్షల రూపాయల విలువచేసే ఆవుల పెంపక కార్యక్రమాన్ని చేపట్టి 2 లక్షల రూపాయల సబ్సిడీ పొందామని, ఆవుల పెంపకం కార్యక్రమం ద్వారా తాము ఆర్థికంగా అభివృద్ధి చెందామని కూడా శ్రీమతి సరోజమ్మ తెలిపారు.

సామాజిక స్పృహతో తాను చేస్తున్న వివిధ కార్యక్రమాలకు తన భర్త శ్రీ వాసుదేవ రెడ్డి ప్రోత్సాహం, సహకారం ఎంతైనా వున్నదని శ్రీమతి సరోజమ్మ చెప్పారు. సాయంకాలమైనా, అవసరమైనపుడు రాత్రి సమయాలలోనైనా తాను సంఘ సమావేశాలకు వెళ్లవలసి వస్తే, వాసుదేవరెడ్డి గారే స్వయంగా తనను గ్రామాలకు తీసుకొని వెళ్ళి తాను చేపట్టే వివిధరకాల కార్యక్రమాలకు తోడుగా నిలుస్తున్నారని ఆమె సంతోషంగా తెలిపారు.

**ఏపిమాస్ సేవలు విభిన్నమైనవి :** రామసముద్రం మండలంలో గతంలో చాలా స్వచ్ఛంద సంస్థలు అనేక కార్యక్రమాలు చేపట్టాయి. కానీ కొద్దికాలంలోనే ఆ కార్యక్రమాలు నిలిచిపోవడంతో ఆ సంస్థలు మూలనపడి ప్రజల సొమ్ము వృధా అయింది. కానీ ఏపిమాస్ ఆది నుండి రైతులే యజమానులుగా సంఘాలను ఏర్పాటు చేసి, వసూలు చేసిన వాటా ధనాన్ని కూడా రైతు సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు



చేసిన బ్యాంక్ ఖాతాలో జమ చేయడం రైతుల అభివృద్ధి కోసం ఏపీమాస్ ఎంత పారదర్శకంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదో తేటతెల్లం చేస్తున్నదని ఆమె ఏపిమాస్ కార్యక్రమాల నిర్వహణ తీరును కొనియాడారు.

ఇంతటి మంచి కార్యక్రమాలను రూపకల్పన చేసి, తమ సిబ్బందితో అమలు చేయిస్తున్న ఏపిమాస్ సంస్థకు, ముఖ్యంగా సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ సి.ఎస్.రెడ్డి గారికి తన తరపున, కాప్పాలి గ్రామ రైతు సంఘం తరపున శ్రీమతి సరోజమ్మ కృతజ్ఞతలు తెలియజేశారు. ■

కంటికి కన్ను అనే ప్రతీకార జ్వాల అందరినీ అంధులను చేస్తుంది; కేవలం గుడ్డి ప్రపంచం మిగులుతుంది

# బీహార్‌లో 29 ఏళ్ళుగా సుశిక్షణ 'ఓంకారం'!

(18వ పేజీ తరువాయి)



ఉద్యమానికి సంబంధించిన శిక్షణ స్వబోధినిలు, శిక్షణ మార్గదర్శినుల వంటి పుస్తకాలను, ఇతర శిక్షణ సామాగ్రిని హిందీలో తయారు చేయటంలో కీలక సహకారం అందిస్తున్నారు.

- ఏపిమాస్ ఆధ్వర్యంలోని వివిధ సంస్థలకు అవగాహన సందర్శనలకు వెళ్ళడమే కాకుండా బీహార్‌లో శిక్షణ పొందేవారికి ఇలాంటి సందర్శనలను నిర్వహించారు
- సారాన్ జిల్లాలో మహిళా సంఘాలకు కేవలం సంఘాల నిర్వహణ పైనే కాకుండా జీవనోపాధి కార్యక్రమాలపై కూడా శిక్షణలు సలహాలు, సూచనలు యిస్తున్నారు.

**పొందిన శిక్షణలు**

- సంఘాల, సంస్థల నిర్వహణపై హైదరాబాద్ లోని ఏపిమాస్ కేంద్రకార్యాలయంతోపాటు, పాట్నాలో కూడా శిక్షణ పొందారు.
- సహభాగ శిక్షణ పద్ధతులపై ఢిల్లీలో 'ప్రియా సంస్థ' వద్ద, శిక్షకులకు శిక్షణపై ఉత్తరప్రదేశ్‌లోని సహభాగ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందారు.



- నాయకత్వం, వ్యక్తిత్వ వికాసం, పుస్తక నిర్వహణఇ ఆడిటింగ్, చట్టాలు, సంస్థల రిజిస్ట్రేషన్ మొదలగు అంశాలపై శిక్షణ పొందారు.

**పొందిన గుర్తింపులు**

- బీహార్‌లో షేర్ ఇండియా వారి ద్వారా 'ఉత్తమ శిక్షకుడు, బోధకుడు' అవార్డును అందుకున్నారు.
- యాన్.వై.కే సంస్థ ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ శిక్షకుడు,బోధకుడు అవార్డును ప్రదానం చేశారు.



- ప్రియా సంస్థ 'ఉత్తమ బోధకుడు' అవార్డు అందుకున్నారు.

**సి.యస్.రెడ్డి, మురళి జజూనలకు కృతజ్ఞతలు**

ఏపిమాస్ సంస్థ తోడ్పాటుతో తాను ఎన్నో శిక్షణలు పొంది తాను యిచ్చిన శిక్షణలద్వారా క్షేత్రస్థాయిలో ఎన్నో సానుకూల మార్పులు, సత్ఫలితాలు వచ్చాయని, ఈ ఫలితాలను నేరుగా చూడటం ఎంతో ఆనందదాయకమని శ్రీ ఓంకార్ అన్నారు. తనకు ఇంత మంచి అవకాశాలను కల్పించి తన అభివృద్ధికి ఏపిమాస్ సి.ఇ.ఓ శ్రీ సి.యస్ రెడ్డి శ్రీ మురళి జజూన తోడ్పాటు అందించారని చెబుతూ వారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ■

అబద్ధం వెనుక నక్కి తప్పించుకోవడం కంటె నిజంతో తలపడి దెబ్బతినడమైనా మంచిదే !

# ధరణి ఎఫ్.పి.ఓచే వరి, మక్కల కొనుగోలు

**- జి. శ్రీనివాస్**

కామారెడ్డి జిల్లాలోని సదాశివనగర్ మండలంలో ధరణి రైతు ఉత్పత్తిదారుల సంస్థ దాదాపు 800 మంది రైతులను వాటాదారులుగా చేసి గత నాలుగు సంవత్సరాలుగా రైతు సంఘాల సభ్యుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నది. ఇందులో భాగంగా గడచిన ఖరీఫ్ కాలంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ధరణి ఎఫ్.పి.ఓ నిర్వహణలో సదాశివనగర్ మండలంలో రెండు వరి కొనుగోలు కేంద్రాలను (ఒకటి తిమ్మోజీవాడి, రెండవది కల్వరాల్) పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేశారు. దీనితోపాటు తెలంగాణ మార్క్‌ఫెడ్ ద్వారా తిమ్మోజీవాడిలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి మక్కలు కొనుగోలు చేశారు. వాటి వివరాలు:

| క్రమ సంఖ్య | సెంటర్ పేరు | కొనుగోలు చేసిన పంట | రైతుల సంఖ్య | కొనుగోలు చేసిన క్వింటల్ | ధర సంఖ్య ప్రతి క్వింటల్ | మొత్తం రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | తిమ్మోజీవాడి కల్వరాల్ | వరి | 232 | 4397.6 | 1888/- | 8302669/- |
| 2 | కల్వరాల్ | మక్కలు | 99 | 3193.0 | 1850/- | 5907050/- |
| | మొత్తం | | 331 | 7590.6 | | 14209719 |

పైన పేర్కొన్న విధంగా 232 మంది రైతుల నుండి దాదాపు రూ. 83,02,669/- రూపాయల వడ్లను రెండు సెంటర్‌ల ద్వారా కొనుగోలు చేశారు. 99 మంది రైతులవద్ద నుండి దాదాపు రూ. 59,07,050/- రూపాయల మక్కలను ఒక సెంటర్ ద్వారా కొనుగోలు చేశారు.





ఈ కొనుగోలు సెంటర్ ల కార్యక్రమాలు చూడటానికి ఎఫ్.పి.ఓ బోర్డు సభ్యులు స్వయంగా కమిటీలను ఏర్పాటు చేసుకొని, స్వయంగా బాధ్యతలు తీసుకొని వరి, మక్కల కొనుగోలును విజయవంతంగా పూర్తి చేశారు. ఇందుకు ఏపిమాస్ సిబ్బంది సాంకేతిక సహకారం అందించారు.

ధరణి రైతు ఉత్పత్తిదారుల సంస్థ బోర్డు సభ్యులు ఈ విషయమై మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారి సమయంలో కూడా రబీ, ఖరీఫ్ సీజన్‌లలో ప్రభుత్వం వరి, మక్కల కొనుగోలు కేంద్రాలను తమ ధరణి ఎఫ్.పి.ఓకు ఇవ్వటం తమకు చాలా సంతోషంగా ఉన్నదని, ధాన్యం కొనుగోళ్ళు జరిగి రైతులు కూడా ఎంతో సంతోషంగా ఉన్నారని, వారి ఊరిలోనే వారు అమ్ముకొనే అవకాశం కలిగిందని, ఈ సెంటర్‌లను కేటాయించిన సివిల్ సప్లై జిల్లా అధికారులకు, తెలంగాణ మార్క్‌ఫెడ్ జిల్లా అధికారులకు, జిల్లా కలెక్టర్ గారికి, జాయింట్ కలెక్టర్ గారికి మరియు జిల్లా సహకార అధికారికి, సహకరించిన కామారెడ్డి జిల్లా అధికారులకు తమ వెన్నంటే ఉంటూ తమను ముందుకు నడిపిస్తూ, సాంకేతిక సహకారం అందిస్తున్న ఏపిమాస్ సి.ఈ.ఓ శ్రీ సి ఎస్ రెడ్డి గారికి, ఏపిమాస్ ప్రధాన కార్యాలయం సిబ్బందికి కామారెడ్డి టీమ్‌కు , ముఖ్యంగా కొనుగోలుకు సహకరించిన రైతు సభ్యులకు, కమిటీలుగా ఏర్పడి పని చేసిన సభ్యులకు, ధరణి ఎఫ్.పి.ఓ సిబ్బంది అందరికీ వారు ధన్యవాదాలు తెలిపారు. ■

అందరూ ఘనకార్యాలు చేయలేకపోవచ్చు, కాని ప్రతి ఒక్కరూ ఏదో ఒక చిన్న పనిని అంకితభావంతో చేయవచ్చు కదా!

# మహిళా రైతుల ఆధ్వర్యంలో మొక్కజొన్న సేకరణ

**– బండ్ల వెంకటేశ్వర్లు**

**క**ర్నూలు జిల్లాలోని నందికొట్కూరు, మిడుతూరు మండలాల్లో 2020 సంవత్సర ఖరీఫ్ పంట కాలంలో ఎక్కువ విస్తీర్ణంలో మొక్కజొన్న పంట వేశారు. పండిన పంటను రైతులు బయటి మార్కెట్‌లో అమ్ముకోవడం గిట్టుబాటు కాలేదు. అయితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరల ప్రకటనలో భాగంగా మొక్కజొన్న పంటకు క్వింటాలుకు రూ.1850లు ప్రకటించింది. దీనితోపాటు స్థానికంగా ఆయా ప్రాంతాలలో ఉన్న రైతు సంస్థలకు మొక్కజొన్న సేకరణ బాధ్యత కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని గతంలోని శెనగల సేకరణ కార్యక్రమంలో పొందిన అనుభవంతో శ్రీ భ్రమరాంబిక మహిళాశక్తి నందికొట్కూరు మ్యాక్స్ లిమిటెడ్, కొత్తగా మొక్కజొన్న సేకరణ కార్యక్రమం చేపట్టాలనే ఉద్దేశంతో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ మిడుతూరు మహిళా మ్యాక్స్ లిమిటెడ్ సంస్థలు తమ సభ్య రైతులకు లబ్ధి చేకూర్చాలన్న ఉద్దేశంతో మొక్క జొన్న సేకరణ కార్యక్రమం చేపట్టడానికి సంసిద్ధత వ్యక్తంచేస్తూ, వినతి పత్రాన్ని ఏపీ మార్క్‌ఫెడ్ కర్నూలు జిల్లా మేనేజర్‌కు సమర్పించారు.



ఈ వినతిని పరిశీలించి ఏపీ మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మొక్కజొన్న సేకరించుటకు శ్రీ భ్రమరాంబిక మహిళాశక్తి నందికొట్కూరు మ్యాక్స్ లిమిటెడ్ వారికి బొల్లవరం కేంద్రాన్ని, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ మిడుతూరు మహిళా మ్యాక్స్ లిమిటెడ్ వారికి చింతలపల్లి కేంద్రాన్ని మంజూరు చేస్తూ సేకరణకు మార్గదర్శకాలను తెలియజేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం సంబంధిత ఆర్ బి కె లో రిజిస్టర్ అయిన రైతులు వారి పంట పరిమాణం మేరకు సన్న, చిన్న రైతులకు ప్రాధాన్యం కల్పిస్తూ సి ఎం యాప్ సూచనల ప్రకారం క్రమపద్ధతిలో సేకరించవలసి ఉన్నది. అదే విధంగా సేకరణలో నాణ్యతా ప్రమాణాలు తేమశాతం 14%, ఇతర వ్యర్థాలు 1%, ఇతర ధాన్య గింజలు 3%, దెబ్బతిన్న ధాన్య గింజలు 1.5%, పాక్షికంగా దెబ్బతిన్న, రంగు మారిన విరిగిన ధాన్య గింజలు 4.5 %, ముతక, పూర్తిగా తయారు కాని గింజలు 4%, పురుగు పట్టిన ధాన్యం గింజలు 1%కు మించకుండా ఉండాలి.

సేకరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఏపీమాస్ నుండి అగ్రి మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీమతి మధుమంజరి, అగ్రి మార్కెటింగ్ పి.ఓ శ్రీ కిషోర్ ఏపిమాస్ జిల్లా సమన్వయ కర్తతో కలసి రెండు మండలాలను సందర్శించి బోర్డు డైరెక్టర్లకు, సి ఈ ఓ లకు మార్గనిర్దేశం చేస్తూ ధాన్యం అంతా ఒకచోట చేర్చి ఉండాలి అక్కడే కాటా వేయాలి. తేమ 13% మించకుండా ఉండాలి. తూకం 51కేజీ 300 గ్రాములు ఉండాలి. బోర్డు సభ్యులు బాధ్యత వహించి కమిటీ కార్యక్రమ పర్యవేక్షణ చేయాలి. ట్రక్ లోడింగ్ జరిగి గోడౌన్‌కు వెళ్ళేవరకు రైతుదే బాధ్యత. హమాలి ఖర్చులు రైతు భరించాలని, ప్రతి లాట్‌కు నెంబర్ వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం నడుస్తున్నప్పుడు ఏపీమాస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సి ఎస్ రెడ్డి నవంబర్ 11 వతేదీన మొక్కజొన్న కేంద్రాలను సందర్శించి, సేకరణ ప్రక్రియను పరిశీలించి రైతులతో ముచ్చటించి సేకరణ ప్రక్రియపై సంతృప్తి వ్యక్తం చేశారు.



ఈ మొక్కజొన్న సేకరణ కేంద్రాలను 2020 అక్టోబర్ 27వ తేదీన నందికొట్కూరు నియోజక వర్గ శాసనసభ్యులు శ్రీ తొగురు ఆర్థర్ గారు లాంఛనంగా ప్రారంభించారు. ఆ తరువాత సి ఎం యాప్ పనిచేసిన నవంబర్ 4వ తేదీ నుండి మొక్క జొన్నల సేకరణ మొదలైంది. ఈ ప్రక్రియలో డిశంబరు 23 వ తేదీ 2020 వరకు బొల్లవరం కేంద్రంగా బొల్లవరం, దామగట్ల, నందికొట్కూరు గ్రామాలకు సంబంధించి 534 మంది రైతుల నుండి 36306 క్వింటాళ్ళు రికార్డు స్థాయిలో మొక్క జొన్న సేకరించడం జరిగింది. అదే విధంగా చింతలపల్లి కేంద్రంగా చింతలపల్లి, చౌట్కూరు, దేవనూరు గ్రామాలకు చెందిన 132 మంది రైతుల నుండి 9085 క్వింటాళ్ళు మొక్కజొన్న సేకరించడం జరిగింది. సేకరించిన ధాన్యం బొల్లవరం కేంద్రం నుండి 427 మంది రైతుల 26791 క్వింటాళ్ళు 142 ట్రక్‌ల ద్వారా గోడౌన్‌లకు చేర్చడం జరిగింది. అదేవిధంగా చింతలపల్లి కేంద్రం నుండి 126 మంది రైతుల 8718 క్వింటాళ్లు 51 ట్రక్‌ల ద్వారా గోడౌన్‌లకు చేర్చడం జరిగింది.

ఈ సేకరణ కార్యక్రమ ప్రక్రియను బొల్లవరం కేంద్రంలో శ్రీ భ్రమరాంబిక రైతుసంస్థ ప్రెసిడెంట్ శ్రీమతి అనూరాధ, బోర్డు పర్యవేక్షణలో కుమారి మనీషా రైతు సంస్థ సి ఈ ఓ, శ్రీ అఖిల్ మొబిలైజర్, మిడుతూరు మండలంలోని చింతలపల్లిలో ప్రెసిడెంట్ అండ్ కమిటీ, బోర్డు సభ్యులు శ్రీమతి కృష్ణవేణమ్మ, శ్రీమతి మద్దమ్మ, శ్రీమతి శివమ్మ, శ్రీమతి ఎం.సురేఖ, ఎఫ్‌పిఓ, సి ఈ ఓ, సురేసు సమన్వయం చేస్తూ కార్యక్రమం నిర్వహణ చేయడం జరుగుచున్నది. ఇంకా మార్కెటింగ్ సమన్వయకర్త పవన్ కుమార్, ఏపిమాస్ వారు స్థానికంగా ఉంటూ సి ఈ ఓలకు, రైతులకు సూచన లిస్తూ, సందేహ నివృత్తి చేస్తూ కార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో ఇంతవరకు 666 మంది రైతులనుంచి సేకరించిన ధాన్యంలో 553 మంది రైతుల ధాన్యం గోడౌన్లకు పంపడం జరిగింది. ఇంకా 113 మంది రైతుల ధాన్యం 9882 క్వింటాళ్లు సేకరణ కేంద్రాల నుండి గోడౌన్లకు చేర్చవలసి ఉన్నది.

ఎక్కువమంది రైతుల ధాన్యం సేకరించడం, సి ఎం యాప్‌లో సాంకేతిక లోపాలు తలెత్తడం, ట్రక్‌లు సమయానికి, సరిపడినన్ని రాకపోవడం, వర్ష సూచనలు తదితర కారణాల వలన ధాన్యం తరలించడం ఆలస్యం కావడంతో కొందరు



రైతులు కొంత అసహనానికి గురై సిబ్బందిని ఇబ్బందికి గురి చేసినా వారికి అన్ని విషయాలు పారదర్శకంగా తెలియజేశాము. ఎన్ని సమస్యలున్నా ఈ కార్యక్రమంలో గోడౌన్లకు తరలించిన 553 మంది రైతులకు ఒకవారం లోపే అందరికీ క్వింటాలుకు 1850 రూపాయలు చొప్పున రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కావడం విశేషం. బహిరంగ మార్కెట్లో మొక్కజొన్న ధాన్యం క్వింటాలుకు రూ. 1200 రూపాయలు నుండి 1300 రూపాయలు మాత్రమే పలుకుతున్నది. కావున ప్రభుత్వ తోడ్పాటు, రైతు సంస్థల సహకారం చాలా బాగుందని రైతులు సంతోషిస్తున్నారు. ■

గతాన్ని తప్పుకోవడం అవివేకం, ఎందుకంటె మనమిప్పుడు గతంలో లేము

# 'క్లైమాట్ స్మార్ట్ విలేజ్' ప్రాజెక్ట్‌లో కొత్త కార్యక్రమాలు

**– గోపాలరాజు బృందం**

ఏపిమాస్ చేపట్టే వివిధ జీవనోపాధి కార్యక్రమాలలో క్లైమేట్ స్మార్ట్ విలేజెస్ ప్రాజెక్టు ఒకటి. ఎండ, వాన, భూసారం, నీరు, గాలి, మంచు, చలి వంటి శీతోష్ణస్థితులలో వచ్చే వాతావరణ మార్పుల కారణంగా అనంతపురం జిల్లాలో సహజ వనరులైన నీటి వనరులు, అడవులు తగ్గి, వాతావరణంలో వేడి, గాలులు పెరిగి నేలలు ఎడారిగా మారుతున్నాయి. ఈ కారణాలతో వ్యవసాయం, పశు సంపద, జీవనోపాధులు తగ్గి గ్రామీణులు పట్టణాలకు వలస బాట పడుతున్నారు.

ఈ నేపథ్యంలో సమతుల వాతావరణ పునర్నిర్మాణానికి, ఏపిమాస్ సంస్థ క్లైమేట్ స్మార్ట్ విలేజెస్ ప్రాజెక్టును అమలు చేస్తున్నది. వాతావరణంలో మార్పులకు అనుగుణంగా వ్యవసాయం, అనుబంధ రంగాలలో అనుసరణీయ పద్ధతులను ప్రాజెక్టు పరిధిలో అమలు చేస్తూ, స్థానిక అవసరాలకు, పరిస్థితులకు అనుకూలంగా వాతావరణ మార్పుల వలన ఎదురయ్యే ప్రభావాలను తట్టుకునే సుస్థిర వ్యవసాయ విధానాలను పాటిస్తూ, సుస్థిర జీవనోపాధులను పెంపొందించడానికి అనంతపురం జిల్లాలోని గుడిబండ మండలం, నల్లమాడ మండలంలో క్లైమేట్ స్మార్ట్ విలేజెస్ ప్రాజెక్టును అమలు చేస్తున్నది. ఇందులో భాగంగా డిసెంబర్ నెలలో ఈ క్రింది కార్యక్రమాలను నిర్వహించింది.

**పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం :** వ్యవసాయ రంగంలో వివిధ రకాల పంటలు, తోటలకు రసాయనిక ఎరువులు, పురుగు మందులపై పెడుతున్న పెట్టుబడిని నిలుపుదల చేసి స్థానికంగా లభించే వివిధ రకాల సేంద్రియ పదార్థాలతో ఏవిధంగా జీవ ఎరువులు, కషాయాలు తయారు చేసుకోవాలో ప్రాజెక్ట్ పరిధిలోని 10 గ్రామాలలోని 300 మంది రైతులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. 10 మంది ఆదర్శ రైతులతో బీజామృతం, ద్రవ జీవామృతం, వేస్ట్ డీ కంపోజర్, పంచగవ్య వంటివి తయారుచేసి రెండు మండలాలలోని 300 మంది రైతులకు రబీ సీజన్‌లో పంపిణీ చేశాము. పసుపు, నీలం జిగురు అట్టలు, లింగార్షక బుట్టలు, వేపనూనె, వేప పిండి వంటి రూ.3,50,000/- విలువ చేసే సేంద్రియ పదార్థాలను పంపిణీ చేశాము. ఈ సేంద్రియ ఎరువులను, కషాయాలను, పదార్థాలను ఏ విధంగా ఉపయోగించాలో ప్రయోగ పూర్వకంగా రైతులకు వివరించాము. సేంద్రియ జీవన ఎరువులు, వేపనూనె, జిగురు అట్టలు, వివిధ కషాయాలను రైతులు వాడుతున్నారు.

**డెమోప్లాట్స్ – పొలం బడి :** ప్రాజెక్టు పరిధిలోని ఎనిమిది గ్రామాలలో, ఒక్కో గ్రామంలో ఒక ఆదర్శ రైతును ఎంపిక చేసి, ఆ పొలంలో సీజనల్ పంటలు, పండ్ల తోటలు, ఆకుకూరలు, కూరగాయలు, గట్లపై మొక్కల పెంపకం, చిరుధాన్యాల పంట వేయడం, రసాయనేతర ఎరువులు, కషాయాలు వాడడం, నీటి సంరక్షణ, భూసార సంరక్షణ కార్యక్రమాలు చేబట్టడం వంటి కార్యక్రమాలు చేబడుతున్నారు. ఈ పొలంలోనే 2020 రబీ సీజన్‌లో ప్రతి నెలా రెండుసార్లు పొలం బడి కార్యక్రమాలు నిర్వహించి మిగిలిన రైతులకు సుస్థిర వ్యవసాయ విధానాలపై మరియు పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించడం జరుగుతున్నది. అలాగే ఈ విధానాలను అమలు చేయడంలో క్షేత్ర స్థాయిలో రైతులకు ఏపిమాస్ సిబ్బంది సలహాలు, సూచనలు ఇస్తూ అమలు చేయిస్తున్నారు.

**కె6 బ్రీడర్ వేరుశెనగ విత్తనం :** 2020 రబీ సీజన్‌కు కావలసిన వేరుశెనగ కె6 బ్రీడర్ విత్తనాన్ని కదిరి వ్యవసాయ పరిశోధనా కేంద్రం వారి ద్వారా ప్రాజెక్టు ఆర్థిక సహకారంతో రెండు మండలాలలో 4.5 క్వింటాళ్ల విత్తనాన్ని ఆరుగురు రైతులకు పంపిణీ చేశాము. ఈ రబీ సీజన్‌లో వచ్చే పంటను రాబోయే 2021 ఖరీఫ్ సీజన్‌లో కొనుగోలు చేసి 25 క్వింటాళ్ల ఫౌండేషన్ విత్తనాన్ని 25 మంది రైతులకు







అందిస్తాము. ఈ ఫౌండేషన్ సీడ్ ద్వారా వచ్చే పంటను 2021 రబీ సీజన్‌లో 125 క్వింటాళ్ల సర్టిఫైడ్ సీడ్‌ను 125 మంది రైతులకు అందించాలని ప్రణాళిక రూపొందించాము.

**ఐదు అంచెల విధానంలో మొక్కల పెంపకం :** పచ్చదనం పెంచడం కోసం 2020 వర్షాకాలంలో 240 మంది రైతుల పొలాలలో గట్లపై 1403 మొక్కల పెంపకం చేబట్టడం జరిగింది. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కల ద్వారా రైతులకు ప్రతి సీజన్‌లో అదనపు ఆదాయం కొరకు, ఐదు అంచెల పద్ధతిలో మొక్కలు పెట్టడానికి 16 మంది రైతుల పొలాలలో 8 ఎకరాల విస్తీర్ణంలో 10 రకాల పండ్ల జాతికి సంబంధించిన 2870 మొక్కలను నాటించాము.



నల్లమాడ లోని రెండు బాలికల గురుకుల పాఠశాలలు, గుడిబండ మండలంలో రెండు ఉన్నత పాఠశాల లలో 530 మొక్కలను ఐదు అంచెల పద్ధతిలో నాటించడం జరిగింది. వాటి సంరక్షణ బాధ్యత ఆ పాఠశాలలే తీసు కున్నాయి. పాఠశాలలలో దారికి ఇరువైపులా మొక్కలను పెట్టడంతో అవెంతో శోభాయమానంగా కనిపిస్తున్నాయి.

**చిరుధాన్యాల పంటలకు ప్రోత్సాహం :** చిరుధాన్యాల పంటల ప్రోత్సాహంలో భాగంగా గుడిబండ మండలంలో రాగి పంట వేయడానికి 2020 రబీ సీజనుకు 14 మంది పేద రైతులకు దుక్కి దున్నించడంతో పాటు మొత్తం 44 మంది రైతులకు 58 ఎకరాలకు కావలసిన రాగి విత్తనాలను సరఫరా చేసి రాగి పంటను ప్రోత్సహించడం జరిగింది.

**గడ్డి కత్తిరించే చాఫ్ కట్టర్ :** ప్రాజెక్టు పరిధిలోని గ్రామాలలో వ్యవసాయం తరువాత పాడి, చిన్నజీవాల పెంపకంపై ఆధారపడి జీవించేవారు ఎక్కువమంది ఉన్నారు. వారు వేసవికాలంలో జీవాల గడ్డి కొరకు వలస వెళ్లడం జరుగుతుంటుంది. వారి శ్రమను తగ్గించడం కోసం ప్రాజెక్టు ద్వారా నల్లమాడ మండలంలో 40 మంది రైతులకు 22 ఎకరాలలోను, గుడిబండ మండలంలో 60 మంది రైతులకు 55 ఎకరాలలో గడ్డి పెంపకం కొరకు ఆవిశ, హెడ్జ్ లూసరన్, సూపర్ నేపియర్, స్టయిలో హమేటా వంటి గడ్డి విత్తనాలను సరఫరా చేశాము. గడ్డిలోని ప్రతి పోచ జీవాలకు అందు బాటులోకి తీసుకురావడానికి, వేసవి కాలంలో డ్రమ్ముల ద్వారా మాగుడు గడ్డిని (డ్రమ్ సైలెజ్) అందించడానికి రెండు మండలా లలో రెండు ఛాప్ కట్టర్ (గడ్డి కత్తి రింపు యంత్రం) లను గడ్డి తయారీ దారులకు అందించి వాటి ద్వారా మిగతా పాడి, చిన్న జీవాల పెంపకం రైతులకు గడ్డిని అందించే సదుపాయం ఏర్పాటు చేశాము.

**సూర్యమండలం పద్ధతిలో పెరటితోటల పెంపకం:** ప్రాజెక్టు తరఫున 600 కుటుంబాలకు పెరటితోటల పెంపకం కొరకు 600 కిట్స్ పంపిణీ చేశాము. పెరటితోటల పెంపకం ఒక వినూత్న పద్ధతిలో చేయడానికి నలుగురు రైతులు సూర్యమండలం విధానంలో ఆకుకూరలు, కూరగాయల పెంపకం విధానాన్ని చేబట్టారు.

ఈ విధానం ద్వారా తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పరిమాణంలో దిగుబడి పొందవచ్చు. నీటి పారుదల, పంట కోత, పంట మార్పిడి విధానం సులభ తరమవుతుంది. దీనిని ఈ డిసెంబరు నెలలో చేబట్టడం జరిగింది. ఈ సూర్యమండలం మిగతా రైతులకు ఒక ప్రయోగం. ఈ ప్రయోగం సత్ఫలితాల ప్రభావంతో వచ్చే సంవత్సరంలో మరిన్ని సూర్యమండలం యూనిట్లను ప్రారంభించాలని సంకల్పించాము.

జీవితమంటే నిన్ను నీవు తెలుసుకోవడం కాదు, నిన్ను నీవు మలచుకోవడం





**సోలార్ విద్యుత్ దీపాల ఏర్పాటు :** నల్లమాడ నందు రెండు బాలికల ఆశ్రమ పాఠశాలలున్నాయి. శ్రీ బాలయోగి బాలికల గురుకుల కళాశాల నందు దాదాపు 658 మంది విధ్యార్థినిలు, కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయం నందు 285 మంది విధ్యార్థినిలు చదువుతున్నారు. గ్రామీణ ప్రాంతం కావడం మూలంగా రాత్రి సమయాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడినపుడు, విద్యార్థినిలు చదువుకోవడానికి, భోజనం చేయడానికి, పడుకోవడానికి చాలా ఇబ్బంది ఉంటుంది. ఈ అసౌకర్యం నుండి బయటపడటానికి ప్రాజెక్ట్ ద్వారా రెండు ఆశ్రమ పాఠశాలలోనూ ఆరు సోలారు విద్యుత్ దీపాల యూనిట్లను అమర్చడం జరిగింది.

**ఎల్.ఈ.డి. బల్బుల పంపిణీ :** ప్రాజెక్ట్ ద్వారా గత సంవత్సరం ప్రాజెక్ట్ పరిధిలోని 800 కుటుంబాలకు 1600 యల్.ఈ.డి. బల్బులను సరఫరా చేయడమైనది. ఈ సంవత్సరం మిగిలిపోయిన 141 పేద కుటుంబాలకు 282 యల్.ఈ.డి. బల్బులను సరఫరా చేయడమైనది.

**చింతపండు ప్రాసెసింగ్ యూనిట్ :** గుడిబండ మండలము నందు చింతపండు పంట విరివిగా పండుతుంది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నుండి మే నెలాఖరు వరకు చింతపండు రాల్చడం, పండు పై పొట్టు తీయడం, గింజలు తీయడం, పండును విరిచి చదరం చేసి చపాతీ ఆకారంలో పెడుతూ ఒక 15 కిలోల వరకు బ్లాక్ చేయడం వంటివి చేస్తారు. ఇవన్నీ మహిళలు ఇంటి దగ్గర ఆరుబయట చేస్తారు. ఇవన్నీ మహిళలకు కష్టంతో కూడుకున్నది. తీరా ప్రాసెస్ చేసిన పండును మార్కెట్‌కు తీసుకెళ్లాక పండు నాణ్యత లేదని, బయట దుమ్ము, ధూళి శాతం ఎక్కువ అయిందని రేటు లేకే, గిట్టుబాటు ధర లేక రైతు క్రుంగి పోవడం జరుగుతుంది. ఇందుకోసం మహిళల కష్టాన్ని తగ్గించి, దుమ్ము, ధూళి లేని నాణ్యమైన పంటను అమ్మి రైతుకు లాభాన్ని చేకూర్చడం కొరకు సోలార్ విద్యుత్‌తో నడిచే చింతపండు ప్రాసెసింగ్ యూనిట్‌ను క్లైమేట్ స్మార్ట్ విలేజ్ ప్రాజెక్ట్ సహకారంతో రు.6,30,000/-ల విలువ గల యూనిట్‌ను గుడిబండ వెలుగు మండల రైతు సంఘం నందు ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఈ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా మండలంలోని రైతులందరు చింతపండును ప్రాసెసింగ్ చేసుకొని గిట్టుబాటు ధర పొందవచ్చు, మార్కెటింగ్ చేయవచ్చు. ముఖ్యంగా మహిళల శారీరక కష్టం కడతేరుతుంది.

**యం ఐ ఎస్ డాటా సేకరణ, నమోదు :** ప్రాజెక్ట్ నందు చేబట్టిన ప్రతి కార్యక్రమాల వారీగా లబ్దిదారుల వివరాలను సేకరించి ప్రాజెక్ట్ యం.ఐ.యస్. నందు పొందు పరచడం జరిగింది. ఈ నెలలో 210 మంది రైతుల వివరాలను, వారు పొందిన లబ్ధి వివరాలను నమోదు చేయడం జరిగింది. ■



# కర్నూలు జిల్లాలో క్లస్టర్‌స్థాయి రైతు సమాఖ్య ఏర్పాటు

– బండ్ల వెంకటేష్

**వ్య**వసాయంలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సంఘటితంగా ఎదుర్కోవడానికి, సమస్యల పరిష్కార మార్గానికి, వ్యవసాయ పంటల ఆదాయ అభివృద్ధికి గ్రామ స్థాయి, మండలస్థాయిలలో రైతు సంఘాలు, వ్యవసాయ ఉత్పత్తిదారుల సహకార సంఘాలు, కంపెనీల ఏర్పాటుకు గత 5 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయి. ఈ పరంపరలో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో వందల సంఖ్యలో గత 3 సంవత్సరాల నుండి ఏర్పాటవుతున్నాయి.



అయితే వ్యవసాయ ఉత్పత్తుల నిల్వచేసే గోడౌన్ల ఏర్పాటు, నిర్వహణ, శీతల గిడ్డంగుల ఏర్పాటు నిర్వహణ, ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్‌ల ఏర్పాటు, నిర్వహణ, వ్యవసాయ ఉత్పత్తుల విలువ జోడింపు పరిశ్రమల ఏర్పాటు, వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిరాకీ వచ్చుటకు అంతర రాష్ట్ర, అంతర్జాతీయ మార్కెట్ల అనుసంధానము, జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయి ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, బ్యాంకుల అనుసంధానము చేయుట మొదలగు కార్యక్రమాలు పెద్ద స్థాయిలో చేపట్టుటకు మండలస్థాయి సంస్థలను సమన్వయ పరచే ఒక వ్యవస్థ కావలసిన అవసరం ఉన్నది.

ఈ అవసరాలను తీర్చుటకు నాలుగు నుండి పది రైతు సంస్థలు క్లస్టర్ స్థాయి సమాఖ్యగా ఏర్పడితే బాగుంటందన్న ఆలోచనలో భాగంగా రైతు సంస్థల సమాఖ్యల ఆవశ్యకత పై 2020 నవంబర్ 27 వతేదీన ఏపిమాస్ ఆధ్వర్యంలో, కర్నూలు వెంకటరమణ కాలనీలోని ఏపీమాస్ కార్యాలయంలో ఒక్క రోజు సమాలోచన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శ్రీ రఘునాథరెడ్డి, ఏ డి హెచ్, ప్రభుత్వం ఉద్యానశాఖ,కర్నూలు, శ్రీ సురేంద్ర తదితరులు రిలయన్స్ ఫౌండేషన్ నుండి, శ్రీ జి.వి రెడ్డి తదితరులు ఆపార్డ్ సంస్థ నుండి, శ్రీ రామాంజనేయులు జి టి సంస్థ నుండి, శ్రీ రామయ్య ఎన్ వై ఏ నుండి, శ్రీ రాజేష్ ఆర్డిప్ సంస్థల నుండి మరియు ఆయా సంస్థల ప్రోత్సహించిన రైతు సంస్థలు జిల్లాలోని ఆదోని, ఎమ్మిగనూరు, గోనెగండ్ల, ఆలూరు, దేవనకొండ, ఆస్పరి, కల్లూరు, కర్నూలు, గూడూరు, కోడుమూరు, ప్యాపిలి మొదలగు మండలాల నుండి 15 రైతు వ్యవసాయ ఉత్పత్తిదారుల సంస్థల ప్రతినిదులు మొత్తం 52 మంది హాజరై ఆలోచించి సమాఖ్యల ఏర్పాటుపై ఒక అవగాహనకు రావడం జరిగింది.

**ఈ అవగాహన వివరాలు:**

1) రైతు సంస్థల నిర్వహణకు సంబంధించి వివిధ స్థాయిలలో అవగాహన లోపాలు ఉన్నాయి. ఆర్థిక మార్గ నిర్దేశము, వ్యాపార ప్రణాళికా రచన, అమలులోను చట్టపరమైన అంశాలు, వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
2) ఈ ఇబ్బందులను అధిగమించుటకు 4నుండి 10 రైతు సంస్థలు కలసి క్లస్టర్ స్థాయి సమాఖ్యగా ఏర్పడవచ్చు
3) ప్రతి రైతు సంస్థ నుండి ఇద్దరు సమాఖ్యకు ప్రతినిధులుగా హాజరు కావచ్చు
4) రైతు సంస్థ క్లస్టర్ స్థాయి సమాఖ్యలో చేరుటకు వాటాధనం : 25000 రూపాయలు, సభ్యత్వ రుసుం: 5000 రూపాయలు.
5) మొదట ఎమ్మిగనూరు కేంద్రంగా క్లస్టర్ ఏర్పాటు
6) ఈ క్లస్టర్ కు ఏపిమాస్ సౌలభ్య కర్తగా వ్యవహరిస్తుంది
7) క్లస్టర్ సంస్థకు అవసరమైన రిజిస్ట్రేషన్, నిర్వహణా

కొన్ని సంవత్సరాల నీ కృషిని ఒక్క రాత్రిలో ఎవరో ధ్వంసం చేయవచ్చు ; అయినా కృషి చేస్తూనే వుండు

పరమైన తోడ్పాటు, ప్రణాళికల రూపకల్పన, వివిధ ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల సహకారం, కార్యక్రమాల అమలుకు ఏపిమాస్ తోడ్పాటు అందిస్తుంది.

ఈ ప్రక్రియలో భాగంగా 2020 డిసెంబర్ 15వ తేదీన కృషి విజ్ఞాన కేంద్రం ఎమ్మిగనూరు దగ్గర గల బనవాసి నందు ఆహ్వానించిన శ్రీనల్లారెడ్డి స్వామి రైతు సంస్థ, గోనెగండ్ల, రైతు స్వరాజ్యం రైతు సంస్థ, ఎమ్మిగనూరు, వై ఖానాపురం రైతు సంస్థ, వై ఖానాపురం, కోడుమూరు రైతు సంస్థ, చిళ్ళబండ రైతు సంస్థ, శ్రీ నీలకంతేశ్వర రైతు సంస్థ, ఎమ్మిగనూరు మొదలగు సంస్థల ప్రతినిధులు...

ఇంకా శ్రీ జమ్మన్న ఏ. డి వ్యవసాయ శాఖ, ఎమ్మిగనూరు, శ్రీమతి ఇందిర ఉద్యాన అధికారిణి, శ్రీ ప్రసాద్ కె. వి. కె శాస్త్ర వేత్త, ఏపీమాస్ సిబ్బంది శ్రీ మధుమూర్తి ఈ డి, కుమారి నందిని, పి ఓ, ఏపీమాస్, ఏపీమాస్ జిల్లా సమన్వయ కర్త బి. వెంకటేశ్వర్లు, ఆపార్డ్ సంస్థ ప్రతినిధులు శ్రీ విశ్వనాథ చారి మొదలగు 32 మంది ప్రతినిధులు తదితరులు పాల్గొని క్లస్టర్ స్థాయి రైతు సంస్థను ఏర్పాటు చేస్తూ నిర్ణయించారు.

**సమాఖ్యకు ఎన్నికైన ప్రతినిధులు :**

| క్ర.స. | రైతు సంస్థ మండలం | ప్రతినిధులు |
|---|---|---|
| 1 | రైతు స్వరాజ్యం, ఎమ్మిగనూరు | కె. నగేష్ |
| | | బి. శివలక్ష్మి |
| 2 | శ్రీ నల్లా రెడ్డి స్వామి | కె. వెంకటేశ్వర్లు |
| | | విరూపాక్షయ్య |
| 3 | చిళ్ళబండ, కోడుమూరు | ఎం. చంద్రశేఖర్‌రెడ్డి |
| | మండలం | ఎస్. అబ్దుల్లా నభి |
| 4 | వై . ఖానాపురం, గూడూరు | బి. బడే సావ్ |
| | మండలం | యు. క్రిష్ణా |
| 5 | కోడుమూరు ఎఫ్ పి ఓ | కె. లక్ష్మన్న |
| | | ఏం. దస్తగిరి |




**బ్యాంకు ఖాతా ప్రారంబించుట :**

బి . శివలక్ష్మీ, ఎం. చంద్రశేఖర్‌రెడ్డి, విరూపాక్షయ్యలతో ఉమ్మడి ఖాతాను ఎమ్మిగనూరు లేదా గోనెగండ్ల లేదా కోడుమూరులలో ప్రారంభించాలని ఈ ఖాతాలో వాటాధనము, సభ్యత్వ రుసుం వసూలు చేసి జమ చేయాలని నిర్ణయం జరిగింది.

**రిజిస్ట్రేషన్ :** కంపెనీ చట్టం 2013 క్రింద క్లస్టర్ సమాఖ్యను రిజిస్ట్రేషన్ చేయుటకు సమావేశం నిర్ణయించింది.

**క్లస్టర్ సంస్థ చేపట్టుటకు అవకాశం ఉన్న కార్యక్రమాలు**

1) మార్క్‌ఫెడ్ సహకారంతో శనగల సేకరణ
2) వేరుశనగ కొనుగోలు, అమ్మకం
3) శనగల సంసాధన
4) చిరుధాన్యాల కొనుగోలు, సంసాధన, అమ్మకం
5) ఉల్లి కొనుగోలు నిలువ సౌకర్యాలు కల్పన, అమ్మకం
6) మిరప కొనుగోలు నిల్వ సౌకర్యాలు, అమ్మకం
7) ఇన్‌పుట్‌ల కొనుగోలు అమ్మకం
8) పెద్దస్థాయి వ్యవసాయ యంత్రాలు ఉదా : వివిధ పంటల కోత యంత్రాలు
9) ఇతర వ్యవసాయ మౌలిక సదుపాయాలు
10) ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల అనుసంధానము
11) జిల్లా, రాష్ట్ర, కేంద్రస్థాయి సంస్థలు, బ్యాంక్‌ల సమన్వయం, అనుసంధానం

రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తరువాత తిరిగి సమావేశం కావాలని నిర్ణయించుకోవడం జరిగింది. ■

# జనగామ జిల్లాలో క్లస్టర్‌స్థాయి సమాఖ్య ఏర్పాటుకు కృషి

– గంగాధర్, అనిల్

తెలంగాణా రాష్ట్రంలో వందల సంఖ్యలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పి ఓలు) ఏర్పాటయ్యాయి. ఈ సంస్థలు చిన్న, చిన్న వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, పురుగు మందులు మరియు ప్యాక్ హౌస్‌ల ఏర్పాటు, వ్యవసాయ పనిముట్ల అద్దె కేంద్రాలు, నర్సరీల నిర్వహణ, నూతన వ్యవసాయ పద్ధతలను ప్రోత్సహించటం, స్థానిక ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలతో అనుసంధానం, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ మొదలగు సేవలు అందచేస్తూ సభ్య రైతుల ప్రయోజనానికి కృషిచేస్తున్నాయి.

అయితే తమ సభ్యులకు మంచి ఆర్థిక ఫలితములను అందించుటకు, ఈ వ్యవసాయ ఉత్పత్తిదారుల సంస్థలు ప్రతిభావంతమైన వ్యాపార సంస్థలుగా ఎదగవలసి ఉంటుంది. ఇందుకోసం పెద్దఎత్తున కార్యక్రమాలను చేపట్టుట ఎఫ్ పి ఓలు లేదా ఎఫ్ పి సిలకు శక్తిమించిన పని. కనుక ఒక ప్రాంతంలోని మండలస్థాయి రైతు ఉత్పత్తి దారులను ఒకతాటి పైకి తీసుకువచ్చే ఒక వ్యవస్థ కావలసిన అవసరం ఉన్నది.

ఈ అవసరాలను తీర్చుటకు, నాలుగు నుండి పది రైతు ఉత్పత్తిదారుల సంస్థలు కలసి ఒక రైతు ఉత్పతిదారుల సమాఖ్యను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం వుంది.

**రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు ఉపయోగాలు**

- వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ చేయు గోదాముల ఏర్పాటు, నిర్వహణ
- శీతల గిడ్డంగుల ఏర్పాటునిర్వహణ
- సమగ్ర ప్యాక్ హౌస్‌ల ఏర్పాటు, నిర్వహణ
- వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు పరిశ్రమల ఏర్పాటు
- అంతర్రాష్ట్ర, జాతీయ మార్కెట్లతో అనుసంధానము, మరియు
- జిల్లా, రాష్ట్ర, కేంద్రస్థాయి ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలతో అనుసంధానము చేయుట మొదలగునవి.

**సమాఖ్య ఏర్పాటులో ఏపిమాస్ కృషి**

మహిళా అభివృద్ధి సొసైటీ (ఏపిమాస్) జనగాం జిల్లాలో సమాఖ్య ఏర్పాటుకు ఆ జిల్లాలో ఉన్న రైతు ఉత్పత్తి దారుల సంస్థలను, సేవా సంస్థలను ప్రోత్సహిస్తున్నది. ఇందుకోసం



జిల్లాలో వున్న రైతు ఉత్పత్తిదారుల కంపెనీలతో, ఇతర సంస్థలతో కొన్ని ప్రోత్సాహ సమావేశాలు ఏర్పాటు చేసింది. అందులో భాగంగా 2020 నవంబర్ లో జనగాం జిల్లాలో సమాఖ్య మీద అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లాలోని మారి, క్రాప్స్ వంటి సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

**కార్యక్రమంలో చర్చించిన అంశాలు**

1. ఉత్పత్తిదారుల సంఘాలలో ప్రస్తుత పరిస్థితి
2. సమాఖ్యమీద అవగాహన, దాని ఉపయోగాలు
3. ప్రోత్సాహక సంస్థలను గుర్తించుట
4. సమాఖ్య కోసం రైతు సంఘాల ప్రతినిధులను గుర్తించుట

**కార్యక్రమంలో తీసుకున్న నిర్ణయాలు**

1. మొదటగా రెండు ప్రోత్సహక సంస్థల రైతు సంఘాలతో సమాఖ్య ఏర్పాటు చేయడం అవి మారి (యం ఏ ఆర్ ఐ) క్రాప్స్ (సి ఆర్ ఓ పి ఎస్)
2. మొదటగా మూడు వందలయాభై నుండి ఐదువందల



మంది సభ్యులు వున్న రైతు సంఘాలతో జిల్లా సమాఖ్యను నమోదు చేయించడం.

3. సమాఖ్యలో వాటాధనం, సభ్యత్వ రుసుము నిర్ణయించడం.

4. రైతు సంఘాల ప్రతునిధులను గుర్తించుట.

మహిళా అభివృద్ధి సొసైటీ ప్రతినిధులు జిల్లా సమాఖ్య గురించి, దాని ఉపయోగాల గురించి మారి మరియు క్రాప్స్నేవ సంస్థలకు కూలంకుషంగా వివరించడం జరిగింది

**రైతు సంఘాల ప్రతినిధులతో రెండవ అవగాహన సమావేశం**

2020 నవంబర్ 17 తేదీన జనగాంలో జిల్లా సమాఖ్య మీద మరో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లాలోని వివిధ రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**కార్యక్రమంలో తీసుకున్న నిర్ణయాలు :**

1. జిల్లా సమాఖ్యలో రైతుసంస్థల వాటాధనం 50,000 రూపాయలు, సభ్యత్వ రుసుం 5,000 రూపాయలుగా నిర్ణయించడం జరిగింది.
2. తర్వాతి సమావేశానికి రైతుసంస్థలు తీర్మానంతో రావడం.
3. మహిళా అభివృద్ధి సొసైటీ ప్రతినిధులు జిల్లా సమాఖ్య గురించి మరియు దాని ఉపయోగాల గురించి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ప్రతినిధుల కూలంకుషంగా వివరించడం జరిగింది.



**మూడవ అవగాహన సమావేశం**

2020 డిసెంబర్ 16వ తేదీన జనగాంలో జిల్లా సమాఖ్య మీద నిర్వహించిన మూడవ అవగాహన కార్యక్రమంలో జిల్లాలోని తొమ్మిది రైతు సంఘాల ప్రతినిధులు, సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

**తీసుకున్న నిర్ణయాలు**

1. ప్రతి రైతు సంఘం నుండి ఇద్దరు ప్రతినిధులను జిల్లా సమాఖ్యకు ఎన్నుకోవడం జరిగింది. ఆ ఇద్దరిలో ఒకరు మహిళ.
2. జిల్లా సమాఖ్య బ్యాంకు ఖాతా డిసిసిబి బ్యాంకులో ఉండాలి అని నిర్ణయం తీసుకున్నారు.
3. జిల్లా సమాఖ్యకు 'జనగాం రైతు ఉత్పత్తిదారుల జిల్లా సమాఖ్య' అని పేరు నిర్ణయించారు
4. జిల్లా సమాఖ్య ఆఫీస్ జనగాంలో ఉండాలి
5. జిల్లా సమాఖ్యలో చేరడానికి వాటాధనము 25,000 రూపాయలు, సభ్యత్వ రుసుము 5,000 రూపాయలుగా నిర్ణయం జరిగింది.

6.జమ అయిన వాటాధనం, సభ్యత్వ రుసుమును తాత్కాలికంగా ఇద్దరు ప్రతినిధుల పేరు మీద ఉమ్మడి పొదుపు ఖాతా తెరిచి అందులో ఉంచడం.

■

నేస్తం తోడుంటే చీకటైనా వెన్నెలే, ఒంటరిగా వుంటే వెన్నెలైనా చీకటే !

# పాడి పశువుల పోషణకు పశుగ్రాస క్షేత్రాలు


**– లిఖిత శ్రీరాం**

**వే**సవిలో పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు రైతులు ఖాళీగా వున్న పొలాలలో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేసుకొని ఒక ఎంటర్‌ప్రెన్యూర్ మోడల్ ద్వారా గడ్డిని పెంచి, యంత్రాల సాయంతో ముక్కలుగా చేసి, బేళ్లుగా మార్చి, పశుపోషకులకు సరఫరా చేయుట ఈ పశుగ్రాస క్షేత్రం ముఖ్య ఉద్దేశ్యం.

అన్నిరకాల పశుగ్రాసాలు కలిపి అందించుట వలన, పాల దిగుబడి పెరిగి రైతులు అధిక ఆదాయం పొందుతారు. పాడిపై ఆధారపడిన రైతులకు వారి పశువులకు అన్ని సీజన్లలో పశుగ్రాసం అందుబాటులో ఉండేలా, పూర్తిస్థాయిలో గ్రాసం కొరత లేకుండా చేయడమే ఈ క్షేత్రం ముఖ్య ఉద్దేశ్యం.

**ఒక ఎకరంలో– ఒక నమూనా ప్రణాళిక**

**1. సూపర్ నేపియర్:**



బహు వార్షిక గడ్డి రకం, 100 రోజులు నీటి ఎద్దడి తట్టుకుని అధిక మోతాదులో పచ్చిమేతను అందిస్తోంది. పోషక విలువలతో (10% నుండి 12% అధిక ప్రోటీన్) కూడిన ఈ పచ్చిమేతను పశువులకు అందిస్తే పాల దిగుబడి కూడా పెరుగుతుంది.

**2. మల్బరీ (లెగ్యుమినస్ పశుగ్రాసం)**

మల్బరీ మంచి నాణ్యమైన పోషకాలతో కూడిన పశు



గ్రాసం మరియు నీటి పారుదల పరిస్థితుల్లో ఆకు దిగుబడి పెరుగుతుంది. మంచి ఎసెన్షియల్ అమైనో యాసిడ్ ప్రొఫైల్తో కూడిన ఆకులు మరియు లేత కాండాలు ఉండి వాటి ప్రోటీన్లు 11 నుండి 15% వరకు కలిగి ఉంటుంది. మొదటి కోత నాటిన 60 రోజులకి వస్తుంది, రెండవ కోత నుండి 45 రోజుల కొకసారి పంటకోత చేసుకోవాలి.


**3. హెడ్జీ లూసర్న్**

సాధారణంగా కంచెలాగా పెరిగే మరొక పప్పుదినుసు రకం మొక్క ఇది. దీనిలో 20 నుండి 22% ప్రోటీన్ కలిగి ఉంటుంది.




**4. లూసర్న్**

ఇది శాశ్వత పశుగ్రాస పంట, ఇది సంవత్సరమంతా పచ్చని లెగ్యుమినస్ పశుగ్రాసం అందిస్తుంది. దీనికి తక్కువ నీరు అవసరం ప్రోటీన్లు (16-25%), ఫైబర్ కంటెంట్ (20-30%) మరియు విటమిన్ ఎ అధికంగా ఉంటుంది.



**5. గెనసు (స్వీట్ పొటాటో)**

గెనసు తీగలు అధిక పోషక విలువలు కలిగిన పశు గ్రాసం. దీనిని ఆహారంగా ఇచ్చినప్పుడు, ఆవులలో పాల దిగుబడిని 70 శాతం వరకు పెంచడానికి సహాయపడతుంది. అధిక పోషక పదార్థాలు మరియు ప్రోటీన్ కంటెంట్ (15 నుండి 30%)



గెలుపే అంతిమం కాదు, అపజయం అలాగే నిలచిపోదు; కావలసింది పట్టుదలగా ముందడుగు వేస్తూనే వుండడం

కారణంగా అధిక నాణ్యత కలిగిన గ్రాసం అని నిరూపించబడింది. ఈ పంట మొదటి కోత 90 రోజులకి వస్తుంది. రెండవ కోత నుండి 45 రోజులకు ఒకసారి పంటను తెచ్చుకోవచును.

**6. అవిశ (కంచె పంట)**



అవిశ విలువైన పశుగ్రాసం. పరిపక్వ చెట్లు ఎత్తుగా ఉండటంతో పంట పద్ధతుల్లో విలీనం చేయబడిన కట్-అండ్-క్యారీ మేతగా దీనిని ఉపయోగిస్తారు. ఎండిన ఆకులను వాటి ఔషధ లక్షణాల కోసం ఉపయోగిస్తారు. దీనిలోని ప్రోటీన్ కంటెంట్ 30% వరకు లభిస్తుంది.

**7. సీమ కానుగ (గ్లిరిసిడియా)**

సీమ కానుగ యెక్కువ కంచె పంటగా వేస్తారు. వీటి ఆకులలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. పెద్ద మరియు సన్న జీవాలలో మెరుగైన జంతు పునరుత్పత్తికి, పాలదిగుబడికి ఉపయోగపడుతుంది. సీమ కానుగ ఆకులు 25 నుండి 30% ముడి ప్రోటీన్ కలిగి వుంటాయి.



మరియు గేదెలు, ఆవులు మరియు మేక వంటి పశువులకు అధికంగా జీర్ణమవుతాయి.

**పశుగ్రాస క్షేత్రం తయారీ వివరాలు**

- ముందుగా మనం ఎంచుకున్న ఒక ఎకరా పొలాన్ని ట్రాక్టర్‌తో దుక్కి సాలు చేయాలి.
- మళ్ళీ రెండవసారి ఇరసాలు వేసి దున్నుకోవాలి
- తరువాత పొలాన్ని వార్చాలి
- ఇలా దున్నిన తరువాత బాగా చివికిన పశువుల ఎరువును 10 నుండి 12 టన్నులు (3 ట్రాక్టర్ లోడ్లు) దుక్కిలో కలియదున్నాలి
- ఎరువులు వేసిన తరువాత, పొలంలో బోదెలు పంటకు అవసరం అయిన విధంగా చేసుకోవాలి
- గమనించాల్సిన ముఖ్యమైన విషయం, మనం ఎంచుకున్న ఒక ఎకరం పొలం మొత్తం బిందు సేద్యం పద్ధతిలో నీటి వసతి కలిగి వుండాలి
- పొలము చూట్టూ గట్టు మీద 2 మీటర్లకు అవిశ, వాటి మధ్యలో గ్లైరిసీడియా నాటాలి.
- బండపై అవిస మధ్య ప్రతి 2 మీటర్లకు ఒక గ్లిరిసిడియా పెట్టాలి
- అవిస 10 అడుగుల మరియు గ్లిరిసిడియా 5 అడుగుల మించి పెరుగనీయరాదు. అవిస నిటారుగా మరియు పొదవుగా పెరుగుతుంది మరియు గ్లిరిసిడియా ఒక చిన్న పొదలా ఉంటుంది. కాబట్టి వృద్ధిలో సమస్య ఉండదు
- హెడ్జి లూసర్న్ వేసిన 20 సెంట్లలో టమాట విత్తనాలు చల్లాలి
- హెడ్జ్ లూసర్న్ 5,6 అడుగుల వరకు పెరుగుతుంది మరియు భూమిపై టమాటా పెరిగి, కలుపును అరికడుతుంది
- సీమ కానుగ మరియు గెనసు తీగలు, ఇతర పశు గ్రాసాలతో కలపి మాత్రమే పశువులకు అందించాలి
- 70% సూపర్ నేపియర్ తోపాటు పైన పేర్కొన్న వాటిలో 30% ఏదైనా ఒకటి, లేదా ఒకటి, రెండు పైన ఉన్న పశుగ్రాసాలను కలిపి, చిన్నగా కత్తిరించి పశువులకు ఆహారంగా అందించాలి. వీటితోపాటు కొద్ది మోతాదులో ఒక ఎండు గ్రాసమూ కలిపితే పాలల్లో వెన్న శాతము పెరుగుతుంది.

■

# 'అజిస్ట'తో చిత్తూరు రైతు సమాఖ్యల వ్యాపార ఒప్పందం

– అమరేంద్రుడు






ఏపిమాస్ తన ఆధ్వర్యంలోని రైతు సంఘాలు పంటల ఉత్పత్తికి అవసరమైన ఉత్పాదకాలను (ఎరువులు, విత్తనాలు, తార్పాలిన్, వ్యవసాయ యంత్రాలు) రైతు సంఘాల ప్రణాళికల మేరకు స్థానిక మార్కెట్ రేటు కంటే తక్కువకు రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందించడం, ఎక్కువ మొత్తంలో దిగుబడి సాధింపజేసి, రైతు పండించిన పంట ఉత్పత్తులను మెట్రో, మోర్, బిగ్ బాస్కెట్ , అజిస్ట లాంటి ప్రముఖ వ్యాపార సంస్థలకు, ప్రాసెసింగ్ కేంద్రాలకు తాజాగా సరఫరా చేసి రైతులకు మంచి ధర లభించేలా చూడాలనే సదుద్దేశంతో రైతు ఉత్పత్తిదారుల సమాఖ్యలను (ఎఫ్ పి ఓలు) ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఆ వ్యాపార సంస్థలతో ఒప్పందాలు కదుర్చుకోవడం జరుగుతున్నది.

అజిస్ట ఇండస్ట్రి ప్రాసెసింగ్‌యూనిట్‌లో జన్యు పరివర్తన చెందని పంటలను, ఎక్కువ విషపూరిత క్రిమి సంహారకాలను వాడని కూరగాయలను ప్రాసెస్ చేసి కొనుగోలుదారుకు తక్కువ ధరకు అందిస్తారు. అజిస్ట ఇండస్ట్రికి చెందిన ఒక ప్రాసెసింగ్ యూనిట్ చిత్తూరు జిల్లా కుప్పంలో వుంది .

అజిస్ట ఇండస్ట్రితో వ్యాపార వ్యాపార భాగస్వామ్యం కోసం ఏపిమాస్ సిఇఓ,అగ్రికల్చర్ మార్కెటింగ్ డైరెక్టర్ పలు దఫాలు వ్యాపార ఒప్పంద చర్చలు జరిపి, ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ప్రాజెక్టు పరిధిలో దొరికే కూరగాయల రకాలు, మోతాదును గురించి తెలియజేసి అజిస్ట యూనిట్ వారు తెలిపే ఇండెంట్‌ను, సరఫరా సమయాన్ని బట్టి సరఫరా చేయడం జరుగుతున్నది.

టమాటా పూర్తిగా ఎరుపు రంగులో 40 మిల్లీమీటర్ల కంటె ఎక్కువ డయామీటర్ సైజులో వుండాలి. క్యాబేజీ 300 గ్రాములకంటె ఎక్కువ బరువుతో తెలుపు ఆకులు కలిగి వుండాలి. రోగంబారిన పడినవి, లేదా పురుగుసోకిన కూరగాయలు పనికిరావు. ప్రస్తుతానికి ఇంత పంట ఉత్పత్తి, వ్యాపారం చేసిన వి.కోట, పలమనేరు, రామ సముద్రం ఎఫ్‌పిఓలు భవిష్యత్తులో మరింత ఉత్పత్తి సాధించి, ఇంకా ఎక్కువ వ్యాపారంచేసి లబ్ధి పొందాలని ఆశిస్తున్నాయి.

**అజిస్ట ఇండస్ట్రితో ఎఫ్‌పిఓలు చేసిన వ్యాపారం**

| రైతు సమాఖ్య పేరు | పంట | చేసిన వ్యాపారం (క్వింటాల్స్) | వ్యాపార టర్నోవర్ (రూ.లు) |
|---|---|---|---|
| వి .కోట ఎఫ్‌పిఓ | టమోటా | 150.60 | 87325 |
| వి .కోట ఎఫ్‌పిఓ | కాబేజీ | 90.22 | 63618 |
| కౌండిన్య ఎఫ్‌పిఓ,పలమనేరు | కాబేజీ | 286 | 156949 |
| రామసముద్రం ఎఫ్‌పిఓ | టమోటా | 110.16 | 68290 |
| రామసముద్రం ఎఫ్‌పిఓ | కాబేజీ | 200.90 | 114455 |
| | మొత్తం | 647.98 | 490637 |

■

నీవు భయం అనుకునే పని ఏదో ఒకటి ప్రతిరోజూ చేస్తుండు, చివరకు నిన్ను మించిన ధైర్యవంతుడు వుండడు

MAHILA SADHIKARATHA

# మహిళా సాధికారత

స్వయంసహాయ ఉద్యమ సమాచార తెలుగు మాస పత్రిక

mas

# 2021

## జూలై

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | 31 |

## ఆగష్టు

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
| 29 | 30 | 31 | | | | |

## సెప్టెంబర్

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | | |

## అక్టోబర్

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| 31 | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |

## నవంబర్

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | | | | |

## డిసెంబర్

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | 31 | |

MAHILA SADHIKARATHA
Publication Date: 01-01-2021; Posting Date: 05 & 06-01-2021
RNI Regd No: TELTEL / 2003 /16365
Postal Regd No: HD/1064/2021-23

# ఏపిమాస్ కార్యక్షేత్రాలలో వివిధ కార్యక్రమాల చిత్రమాలిక !





సోమల రైతు దినోత్సవంలో పాల్గొన్న ఏపిమాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ మధుమూర్తి ... కె సి పల్లిలో రైతు దినోత్సవం ... మదనపల్లెలో నర్సరీల రైతుల సహకార సంఘ సభ్యులు

## నాబార్డ్ తెలంగాణా ప్రాంతీయ కార్యాలయం తోడ్పాటుతో ఎస్ హెచ్ జి సభ్యులకు ఏపిమాస్ అవగాహన కార్యక్రమాలు!





కొంపల్లిలో ... నిర్మల్‌లో ... వడ్డూరులో ...





మణికొండ జాగీర్‌లో ... పెద్దపల్లిలో ... నాగల కడుమూరులో ...





కర్ణాటకలోని ' హెచ్ ఎం క్లాజ్ ' సందర్శన ... మోడల్ నర్సరీ సందర్శన ... డెహ్రాడూన్‌లో ఏపిమాస్ ప్రచురణల వినియోగం






ధర్మవరంలో ఆజీవ కన్వర్జెన్సీ సమావేశం...భూమాత ఎఫ్ పి ఓ సందర్శన...శిక్షణ పొందిన వరంగల్లు ఎఫ్ పి ఓ-సి ఇ ఓ లు

బట్వాడా కాకపోతే దయచేసి ఈ చిరునామాకు తిప్పిపంపండి

ఎడిటర్, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డ్రీమ్ వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089